www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -279 బుధవారం 14 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




## పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్

### గిగ్ వర్కర్లపై ఒత్తిడి తగ్గించే విధంగా కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,**జనవరి13పజావినికిడి,**
టెన్ మినట్స్ ఛాలెంజ్‌పై కేంద్రం తీవ్రంగా స్పందించింది. దీనిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల బ్లింకిట్, జెప÷-టో ఇతర క్విక్ కామర్స్, ఫుడ్ డెలివరీ సంస్థలు కేవలం పది నిమిషాల్లో డెలివరీ సదుపాయాన్ని అందిస్తున్నామని ప్రకటనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై గిగ్ వర్కర్స్(డెలివరీ ఏజెంట్స్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రిపేర్, ట్రాఫిక్ వల్ల తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని వాపోతున్నారు.

**మిగతా 2లో...**

# మన సంస్కృతిని చాటిచెబుతాం

### కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన మంత్రులు జూపల్లి, పొన్నం

### ఈ వేడుకలో 18 దేశాల నుంచి 40 మందికిపైగా అంతర్జాతీయ కైట్ ప్లేయర్లు



హైదరాబాద్**ప్రజావినికిడి,**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌లో రంగురంగుల పతంగులు, నోరూరించే మిఠాయిలతో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ప్రారంభమైంది. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్-2026ను మంగళవారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈమేరకు ఫ్రాన్స్ దేశానికి షార్క్ ఆకారంలోని కైట్‌ను మంత్రి జూపల్లి ఎగురవేసి సందడి చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో అమెరికా, ఫ్రాన్స్, ఇండోనేషియా, మలేషియా సహా సుమారు 18దేశాల నుంచి 40 మందికి పైగా అంతర్జాతీయ కైట్ ప్లేయర్లు పాల్గొంటున్నారు

మిగతా 2లో...



## నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు...


### కుటుంబ సభ్యులతో కలిసి సంబరాల్లో సీఎం చంద్రబాబు,లోకేశ్ సందడి

### ముగ్గుల పోటీలు, విద్యార్థుల క్రీడలను తిలకించిన నేతలు

### గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన చంద్రబాబు, భువనేశ్వరి

చంద్రగిరి **జనవరి13పజావినికిడి,**ఏపీ సీఎం చంద్రబాబు స్వగ్రామం నారావారిప్లలెలో సంక్రాంతి సంబరాలు ఘనంగా మొదలయ్యాయి. ఈ సంబరాల్లో సీఎం చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి లోకేశ్, నారా బ్రాహ్మణి, దేవాంశ్, బాలకృష్ణ సతీమణి వసుంధర, తేజస్విని, శ్రీభరత్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రజలతో కలిసి సరదాగా గడిపారు. తన నివాసం ముందున్న మైదానంలో చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన

మిగతా 2లో...





## వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

ఒక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే

అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి

వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే

2లో.

### సీఎం, మంత్రి, ఐఏఎస్ అధికారిణిపై పోస్టులు...

## సజ్జనార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు

**అవమానకరమైన కంటెంట్‌పై నమోదైన రెండు కేసుల విచారణకు ప్రత్యేక బృందం**

**హైదరాబాద్ సీపీ వి.సి. సజ్జనార్ నేతృత్వంలో 8 మంది సభ్యులతో సిట్ ఏర్పాటు**

**సీఎం మార్ఫ్ ఫొటో, ఐఏఎస్ అధికారిణిపై ఫేక్ న్యూస్ కేసులపై దర్యాప్తునకు ఆదేశాలు**

**జనవరి13పజావినికిడి,**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఓ మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిణిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో అవమానకరమైన, అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ చేసిన రెండు కేసుల దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసుల లోతైన విచారణ కోసం డీజీపీ శివధర్ రెడ్డి 8 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు

మిగతా 2లో...




## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుదిజాబితా ప్రకటన

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు

26,80,014 మంది మహిళా ఓటర్లతో వా[illegible] అగ్రస్థానం

నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు

5లో.




## గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

**పథకాలతో సహా అన్నిటికి ఇంది, రాజీవ్ పేర్లేనా**

**వాల్మీకి-అంబేడ్కర్ పేరున్న పథకం పేరు ఎందుకు మార్చారు**

**కాంగ్రెస్ రాజకీయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి**

**కరీంనగర్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరేస్తాం**

**కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**



కరీంనగర్,**జనవరి13పజావినికిడి,**
ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాన్ని నీచ రాజకీయంగా కేంద్రమంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. వాల్మీకీ-అంబేద్కర్ ఆవాస్ యోజన (వాంబే) పేరుతో వాజ్‌పేయి తీసుకొచ్చిన ఇండ్ల పథకాని

# 18న మేడారం తరలివస్తున్న ప్రభుత్వం

### అభివృద్ధి పనులకు సిఎం చేతులమీదుగా ప్రారంభం

### అదేరోజు కేబినేట్ భేటీ కూడా ఇక్కడే ఏర్పాటు

### ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

ములుగు,**జనవరి13పజావినికిడి,**
మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు.

2లో...




## రెండేండ్లలో 9,572 ఉద్యోగాల భర్తీ

**చివరి దశలో మరో 7,267 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ -త్వరలో మరిన్ని నోటిఫికేషన్లు**

**ప్రభుత్వాస్పత్రుల్లో ప్రతి పోస్టుకు నియామకం : మంత్రి దామోదర**

**1257 మందికి ల్యాబ్ టెక్నీషియన్లుగా నియామక పత్రాలు అందజేత**

- హైదరాబాద్**జనవరి13పజావినికిడి,**
కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరాక రాష్ట్ర వైద్యారోగ్యశాఖలో రెండేండ్లలో 9,572 ఉద్యోగాలను భర్తీ చేసినట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ కోఠిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో



## మీడియాపై సిట్ వేశారు సరే... మీ నేతల స్కాంలపై ఎందుకు వేయలేదు?: కేటీఆర్



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మన సంస్కృతిని చాటిచెబుతాం

. వారితోపాటు దేశంలోని ఆయా రాష్ట్రాల నుంచి 55 మంది ప్రొఫెషనల్ ప్లేయర్లు తమ విన్యాసా లను ప్రదర్శిస్తున్నారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పతంగుల పండుగకు శతాబ్దాల చరిత్ర ఉందని చెప్పారు. మన సంస్కృతీ, సంప్రదాయాల పరిరక్షణ కోసమే ప్రభుత్వం ఈతరహా ఉత్సవాలను నిర్వహిస్తున్నదని గుర్తు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి తరలివచ్చి ఎగురవేస్తున్న రంగురంగుల పతంగులు ఆకాశాన్ని మురిపిస్తున్నా యంటూ హర్షం వ్యక్తం చేశారు. తన చిన్నతనంలో పతంగులు ఎగురవేసిన మధుర జ్ఞాప కాలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసు కున్నారు. తెలంగాణ సంస్కృతిని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటిచెప్పేందుకు కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నామని వివరించారు. విదేశీ అతిథులకు మన రాష్ట్ర ఆతిథ్యం తెలిసేలా అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. సందర్శకులకు ఉచితంగా ఎంట్రీ కల్పిం చామన్నారు. గాలిపటాల తయారీని హైదరా బాద్‌లోనే భారీఎత్తున ప్రోత్సహిం చడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచే ప్రయత్నం చేస్తామని మంత్రి తెలిపారు. పర్యాటక రంగ అభివద్ధి ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు తమ తీరికలేని జీవితంలో కనీసం నెలకు రెండు రోజులైనా పర్యాటక ప్రదేశాలను సందర్శించాలని సూచిం చారు. దీంతో మానసిక ఉల్లాసంతో పాటు, స్థానిక కళాకారులు, వ్యాపారులకు ఆర్థికంగా చేయూత లభిస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఫెస్టివల్‌ను ప్రజలంతా సందర్శించి విజయవంతం చేయాలని కోరుతూ, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రాష్ట్రాల మిఠాయిల స్టాళ్లను మంత్రి జూపల్లి సందర్శించి, రుచులను ఆస్వాదించారు. ఆ తర్వాత మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే ఆనందం, ఉత్సాహం అని, ఇలాంటి వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని అన్నారు.

# నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు...

(మొదటి పేజి తరువాయి)
గ్రామీణ క్రీడా పోటీలను సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు స్వయంగా వీక్షించారు

అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, పిల్లలతో ఫొటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. ఈ వేడుకల్లో నారా, నందమూరి కుటుంబాలకు చెందిన చిన్నారులు కూడా పాల్గొనడం విశేషం. సొంతూరులో పండుగ జరుపుకొంటూనే.. అటు కుటుంబ సభ్యులు, ఇటు సామాన్య ప్రజలతో సమయాన్ని గడుపుతూ.. సీఎం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజకీయ హడావుడికి దూరంగా, గ్రామీణ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు స్థానికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.నారావారిపల్లెకు చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒక్కో స్కూల్‌కు చెందిన పిల్లలతో సీఎం చంద్రబాబు దంపతులు వేర్వేరుగా గ్రూప్ ఫొటోలు దిగారు. ఈ క్రీడల్లో నారా, నందమూరి కుటుంబ చిన్నారులు పాల్గొనడం విశేషం. వీరిలో గెలుపొందిన వారికి ఇతర పిల్లలతో సమానంగా బహుమతులు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నారా దేవాన్ష్ పలు పోటీల్లో పాల్గొని ఆకట్టుకున్నారు.పరదాల సంస్కృతికి పూర్తిగా భిన్నంగా, సొంతూరు నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. క్రీడా పోటీల అనంతరం ఇంటికి వెళ్లే మార్గమంతా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ముఖ్యమంత్రి స్వయంగా తమ అర్జీలు స్వీకరించడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చుట్టు పక్కల జిల్లాల నుంచి ప్రత్యేకంగా తరలివచ్చిన ప్రజలు కూడా చంద్రబాబుకు అర్జీలు అందజేశారు. సమస్యలు విన్న సీఎం చంద్రబాబు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ, ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించడం వంటి చర్యలు చంద్రబాబు ప్రజాపాలనకు నిదర్శనంగా నిలిచాయి. నారావారిపల్లెలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికంగా విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను భువనేశ్వరి, బ్రాహ్మణి పరిశీలించారు. సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ క్రీడా పోటీల్లో దేవాంశ్ పాల్గొన్నాడు. ఆయా పోటీలను సీఎం, కుటుంబసభ్యులు తిలకించారు. అనంతరం విజేతలకు చంద్రబాబు, భువనేశ్వరి బహుమతులు అందజేశారు. అంతకుముందు ప్రజల నుంచి వినతిపత్రాలను సీఎం స్వీకరించారు.

# భారత ఆవిష్కరణలకు నెట్‌ఫ్లిక్స్ చేయూత...

**కేంద్ర ప్రభుత్వంతో కీలక భాగస్వామ్యం**

**కేంద్ర ప్రభుత్వంతో చేతులు కలిపిన నెట్‌ఫ్లిక్స్**

**'నయే భారత్ కీ నయీ పెహచాన్ల పేరుతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం**

**8 భారత స్టార్టప్‌ల విజయగాథలపై యానిమేటెడ్ చిత్రాలు**

**వివిధ యూనివర్సిటీల విద్యార్థులతో చిత్రాల రూపకల్పన**

**ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఈ కార్యక్రమం**

న్యూఢిల్లీ,**జనవరి13(జర్నలిస్ట్ వార్త):**
భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ (ూూా) కార్యాలయం, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కలిసి ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌తో కీలక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. 'ఆత్మనిర్భర్ భారత్ల స్ఫూర్తికి అనుగుణంగా 'ఇన్‌స్పైరింగ్ ఇన్నోవేటర్స్ – నయే భారత్ కీ నయీ పెహచాన్ల పేరుతో ఒక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని మంగళవారం సంయుక్తంగా ప్రారంభించాయి. కథల ద్వారా నైపుణ్యాలను, స్టార్టప్‌లను ప్రోత్సహించి దేశంలో ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.ఈ కార్యక్రమం కింద, సామాజిక ప్రయోజనం లక్ష్యంగా పనిచేస్తున్న 8 భారతీయ స్టార్టప్‌లను పీఎస్ఏ కార్యాలయం ఎంపిక చేసింది. ఈ స్టార్టప్‌ల విజయగాథలను దేశంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, సత్యజిత్ రే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ సహా 8 ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు యానిమేటెడ్ లఘుచిత్రాలుగా రూపొందించారు.




నెట్‌ఫ్లిక్స్ ఫండ్ ఫర్ క్రియేటివ్ ఈక్విటీ సహకారంతో గ్రాఫిటీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టును అమలు చేసింది.ఈ చిత్రాలకు అవసరమైన వాయిస్‌ఓవర్‌లను, నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (చీఖీణజ) భాగస్వామ్యంతో నెట్‌ఫ్లిక్స్ నిర్వహిస్తున్న 'వాయిస్‌బాక్స్ల స్కిల్లింగ్ ప్రోగ్రాం అభ్యర్థులు అందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన 26 మంది విద్యార్థులలో 50 శాతం మహిళలు ఉండగా, పలువురు ద్వితీయ శ్రేణి నగరాల నుంచి రావడం గమనార్హం.ఈ సందర్భంగా పీఎస్ఏ ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్ మాట్లాడుతూ.. "సామాజిక ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు, యువతలో నైపుణ్యాలను పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది" అని వివరించారు. సృజనాత్మకతను సమాజ సేవకు ఎలా ఉపయోగించవచ్చో ఈ కార్యక్రమం తెలియజేస్తోందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, యువ సృజనకారుల కలయికతో భారత ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. వాల్మీకీ, అంబేద్కర్ పేర్లు తొలగించి ఇందిరా ఆవాస్ యోజనగా ఎందుకు మార్చారని, ఇది ఆ మహానుభావులను అవమానించడం కాదా అని విమర్శించారు. అలాగే గతంలో ఎన్టీఆర్ టెర్మినల్‌గా ఉన్న హైదరాబాద్ విమానాశ్రయ టెర్మినల్ పేరును తీసేసి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా ఎందుకు మార్చారని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన.. గాంధీ పేరును వాడుకున్నారే తప్ప మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్ నేతలు పాతరేసి ఆయన ఆత్మను క్షోభకు గురిచేశారని ఆరోపించారు. వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారని గుర్తుచేశారు. అలాగే ఆయన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై స్పందించారు. రాముడి బాటలో నడుస్తామని, రాముడి ఆలయాలను నిర్మిస్తామని తాము చెప్పినప్పుడు కాంగ్రెస్‌కు నొప్పి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. దేశంలో అనేక పథకాలు కేంద్ర,రాష్ట్ర భాగస్వామ్యంతోనే నడుస్తున్నాయని, ఈ పథకానికి రాష్ట్ర భాగస్వామ్యం కల్పిస్తే తప్పేముందని నిలదీశారు. ఉపాధి కూలీల వేతనాలను కూడా సకాలంలో ఇవ్వలేని కాంగ్రెస్ నేతలు మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు.

కరీంనగర్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. అర్బన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు మొత్తం రూ.50 కోట్లు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా రూ.40 కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో కరీంనగర్ రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని అన్నారు. స్మార్ట్ సిటీ, స్వచ్ఛ భారత్, అమృత్ తదితర వివిధ కేంద్ర పథకాల ద్వారానే కరీంనగర్ అభివృద్ధి జరుగుతోందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని కరీంనగర్ ప్రజలు గమనిస్తున్నారని అందుకే ఈసారి కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేయడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని పార్టీల నేతలు బీజేపీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. టికెట్ల కేటాయింపులో కాషాయ కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు ఆయన. అవినీతి ఆరోపణలు లేదా రౌడీషీట్లు ఉన్నవారిని పార్టీలోకి తీసుకోమని తేల్చిచెప్పారు. గతంలో కేసీఆర్ తన ఇష్టానుసారంగా కొడుకు, కూతురు, అల్లుడి కోసం కుటుంబ ఆస్తులు పంచినట్లే జిల్లాల ఏర్పాటు చేశారని ఆరోపించారు. అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మంచి జరుగుతుంటే కాంగ్రెస్‌కు ఎందుకు అక్కసు అని ప్రశ్నించిన బండి సంజయ్, గ్రామాల్లో ఆస్తులు నిర్మించడం తప్పా..? రైతులకు మేలు చేసే పథకం కాదా..? తెలంగాణకు అదనంగా రూ.340 కోట్లు వస్తుంటే వద్దంటారా..? అంటూ నిలదీశారు. వీబీజీ రామ్ జీ పథకం కావాలా..? వద్దా..? కాంగ్రెస్ స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. 'వీబీ జీరామ్ జీ' పథకంతో ఉపాధి కూలీల ఆదాయం రెట్టింపు అవుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'ఈ పథకం ద్వారా ఏడాదికి 200 రోజుల ఉపాధి దొరుకుతుంది. పనుల విషయంలో కేంద్రం జోక్యం ఉండదు. ఈ పథకం కోసం గతంలో కంటే అదనంగా రూ.17 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. తెలంగాణలో ఈ పథకం అమలుకు అదనంగా రూ.340 కోట్లు ఇవ్వబోతున్నాం. రైతులకు న్యాయం చేసేలా దీన్ని తీసుకొచ్చాం. వ్యవసాయ సీజన్‌లో ఈ పథకం పనులు జరగవు. దీంతో కూలీలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

**70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్,**జనవరి13పజావినికిడి,**
ధాన్యం కొనుగోలులో తెలంగాణ రికార్డు సృష్టించిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రికార్డు నెలకొల్పిందని అన్నారు. 2025-26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని అన్నారు. గతంలో కొనుగోలు చేసిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును ఈ ఖరీఫ్ సీజన్‌లో అధిగమించిందని చెప్పారు. ధాన్యం కొనుగోలు పక్రియలో చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖలు సమన్వయం చేసుకోవడంతోపాటు రాష్ట్ర రైతుల భాగస్వామ్యంతోనే ఈ రికార్డు సాధ్యమైందని స్పష్టం చేశారు. ధాన్య సంపదకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ చేసుకుంటున్న రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం కొనుగోలు చేసిన 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 32.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం కాగా, 38.37 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని మంత్రి వివరించారు. తెలంగాణలో సాధించిన దిగుబడికిగాను రాష్ట్రవ్యాప్తంగా 13.97 లక్షల మంది రైతులకు మద్దతు ధర అందించామన్నారు.

## సీఎం, మంత్రి, ఐఏఎస్ అధికారిణిపై పోస్టులు...

# సజ్జనార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు

(మొదటి పేజి తరువాయి)
బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఈ సిట్‌కు నేతృత్వం వహించనున్నారు.వివరాల్లోకి వెళితే, సీఎం రేవంత్ రెడ్డి ఫొటోను మార్ఫింగ్ చేసి 'తెలంగాణ పబ్లిక్ టీవీ' అనే వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసినందుకు కావలి వెంకటేశ్‌పై నారాయణపేట జిల్లాలో కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గుళ్ల నరసింహ ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు.మరోవైపు, ఓ మంత్రికి, మహిళా ఐఏఎస్ అధికారిణికి సంబంధించి తప్పుడు వార్తలు ప్రసారం చేశారంటూ ఎన్టీవీ, టీ న్యూస్ చానళ్లతో పాటు పలు యూట్యూబ్ చానెళ్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌పై హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరఫున ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఈ ఫిర్యాదు చేశారు. ఓ మహిళా ఐఏఎస్ అధికారిణికి, రాజకీయ నేతకు సంబంధం అంటగడుతూ, ఆమెకు 'కంఫర్ట్ పోస్టింగ్‌లు' ఇచ్చారని నిరాధార ఆరోపణలు చేశారని, ఇది సివిల్ సర్వీసెస్ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నమని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ వార్తలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిని కోల్పోయిన తర్వాత జీవితంపై ఆసక్తి లేదని, ఇలాంటి వ్యక్తిత్వ హననం చేయడం చాలా బాధాకరమని అన్నారు. ఈ రెండు కీలక కేసుల దర్యాప్తును సిట్ వేగవంతం చేయనుంది.

# 18న మేడారం తరలివస్తున్న ప్రభుత్వం

(మొదటి పేజి తరువాయి)
సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంటే.. ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వమే మేడారంనకు తరలి వస్తుందన్నారు. మేడారం వచ్చే భక్తులకు త్వరితగతిన అమ్మవార్ల దర్శనం జరిగేలా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులను ఆదేశించారు సీతక్క. కనీసం మూడు రోజుల పాటు సంప్రదాయ భక్తులు మేడారంలోనే బస చేస్తారని వివరించారు. అందుకు వారికి అవసరమైన వసతులను కల్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా, తాగునీరు, శానిటేషన్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారామె. అలాగే.. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు స్పష్టం చేశారు మంత్రి. సామాన్య భక్తులు ఆర్టీసీ బస్సుల్లో
తరలివస్తారని.. ఈ మార్గంలో నడిచే బస్సుల పర్యవేక్షణ ఉండాలని ఆర్టీసీ సంస్థ ఉన్నతాధికారులకు సూచించారు. సమ్మక్క సారలమ్మ మహా మేడారం జాతరను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే అన్ని చర్యలు పూర్తి చేశామని మంత్రి సీతక్క వివరించారు. మేడారం జాతర అధికారిక వెబ్‌సైట్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. అలాగే.. మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆమె వివరించారు.

# పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్

(మొదటి పేజి తరువాయి)
ఈ అంశంపై కేంద్రం ప్రభుత్వం తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. క్విక్ కామర్స్ ప్లాట్ ఫామ్‌లైన బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సంస్థలకు '10 నిమిషాల డెలివరీ' విధానం తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది.కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయ.. బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ సహా ఇతర క్విక్ కామర్స్ ప్రతినిధులతో సమావేశమై డెలివరీ భాగస్వాముల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చర్చించారు. కేంద్రం ఆదేశాల మేరకు బ్లింకిట్ వంటి ఈ-కామర్స్ ఫాట్ ఫామ్‌లు 10 నిమిషాల డెలివరీ క్లెయిమ్‌లను తొలగించినట్లు సమాచారం. ఇతర కంపెనీలు తమ బ్రాండ్ ప్రకటనలు, సోషల్ మీడియా ఎ÷-లాట్ ఫామ్‌ల నుంచి ఈ డెలివరీ ప్రకటన తొలగిస్తామని ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. డెలివరీ ఏజెంట్లు ఇటీవల చేస్తున్న ఆందోళన దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం గిగ్ వర్కర్లకు ఊరట కలుగినట్టు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## మీడియాపై సిట్ వేశారు సరే...

# మీ నేతల స్కాంలపై ఎందుకు వేయలేదు?: కేటీఆర్

**జనవరి13పజావినికిడి,**
తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాలనాపరమైన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే ప్రభుత్వం తరచూ కమిషన్‌లు, ప్రత్యేక దర్యాప్తు బృందాల (సిట్) పేరుతో 'అటెన్షన్ డైవర్షన్ డ్రామాలు' ఆడుతోందని ఆయన ధ్వజమెత్తారు. ఒక మంత్రికి సంబంధించిన వార్తను ఉటంకించినందుకు మీడియా సంస్థలపై సిట్ వేయడాన్ని తప్పుబట్టిన కేటీఆర్, సొంత పార్టీ నేతలు చేసిన తీవ్రమైన ఆరోపణలపై మాత్రం ఎందుకు విచారణ జరపడం లేదని సూటిగా ప్రశ్నించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగాయని చెబుతున్న పలు ఘటనలను కేటీఆర్ తన ప్రకటనలో ఏకరవు పెట్టారు. "ఒక మంత్రి పీఏ, రేవంత్ సహచరుడు కలిసి పారిశ్రామికవేత్త తలకు తుపాకి పెట్టి రూ.300 కోట్లు డిమాండ్ చేస్తే దానిపై సిట్ లేదు. ములుగు జిల్లాలో మంత్రి పీఏ ఇసుక దందాలో కోట్లు దండుకుంటే చర్యలు లేవు. రెవెన్యూ మంత్రి కుమారుడు వందల కోట్ల భూకబ్జాకు పాల్పడితే, కేసు పెట్టిన పోలీస్ అధికారి బదిలీ అయ్యారు కానీ, కబ్జాపై విచారణ లేదు" అని కేటీఆర్ ఆరోపించారు.

అంతేకాకుండా, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఓ కాంట్రాక్టర్‌ను రూ.8 కోట్ల కోసం బెదిరించారని, కస్తూర్బా గాంధీ పాఠశాలల బంకర్ బెడ్స్ కొనుగోలులో రూ.100 కోట్ల కుంభకోణం జరిగిందని, లిక్కర్ హోలోగ్రామ్ టెండర్ వివాదం, చీప్ లిక్కర్ కంపెనీలకు అక్రమ అనుమతులు వంటి అనేక స్కామ్‌లపై ప్రభుత్వం ఎందుకు సిట్ వేయలేదని ఆయన నిలదీశారు. యూనివర్సిటీ భూముల అమ్మకంలో భారీ మోసం జరిగిందని సుప్రీంకోర్టు కమిటీయే తేల్చినా విచారణ జరపకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు."అధికార పక్షానికి సన్నిహితంగా ఉండే ఓ టీవీ ఛానెల్ వేసిన వార్తను కేవలం ఉటంకించినందుకు అనేక ఛానెళ్లపై, డిజిటల్ మీడియాపై సిట్ ఏర్పాటు చేశారు. అసలు వార్త వేసిన వారిని వదిలేసి, ఈ కొత్త డ్రామా ఎవరిని కాపాడటానికి? ఎవరిని వేటాడటానికి?" అని కేటీఆర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రశ్నించే మీడియా గొంతుకలపై వేధింపులు ఆపకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# రెండేండ్లలో 9,572 ఉద్యోగాల భర్తీ

(మొదటి పేజి తరువాయి)
ఆయన ఇటీవల ల్యాబ్ టెక్నీషియన్లుగా ఎంపికైన 1,257 మందికి రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులతో కలిసి నియామ కపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మరో 7,267 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చివరి దశలో ఉందని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి 2024 సెప్టెంబర్ 11న నోటిఫికేషన్ విడుదల చేసి 2025 నవంబర్ నాటికి నియామక ప్రక్రియను పూర్తి చేసినట్టు వెల్లడించారు. ఈ పరీక్షకు మొత్తం 23,323 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా, 1,257 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని మంత్రి తెలిపారు. డీఎంఈ పరిధిలో 764, డీపీహెచ్‌లో 300, టీవీవీపీలో 180, ఎంఎన్‌జేలో 13 మందికి పోస్టింగ్స్ ఇచ్చినట్టు తెలిపారు. వైద్య వ్యవస్థకు ల్యాబ్ టెక్నీషియన్లు కీలకమనీ, వారిచ్చే రిపోర్టులే వైద్యులకు చికిత్స అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి దామోదర గుర్తుచేశారు. ఎన్ఏబీఎల్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రభుత్వ ల్యాబ్స్‌ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ల్యాబ్ టెక్నీషియన్లు తీసుకోవాలని కోరారు.

రెండేండ్లలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం 70 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని మంత్రి తెలిపారు. ఇందులో వైద్యారోగ్యశాఖలో 9,572 పోస్టులు భర్తీ చేయగా, మరో 7,267 పోస్టుల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉందనీ, ఆర్థికశాఖ అనుమతి కోసం పంపిన 996 పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ వెల్లడిస్తామని తెలిపారు. ఇవే కాకుండా అదనంగా 2,344 పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు పంపించినట్టు ఆయన వివరించారు. తెలంగాణను ఆరోగ్య రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో పని చేస్తున్నట్టు తెలిపారు. ఉస్మానియా నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచడం, ప్రతి జిల్లాలో ఎన్‌సీడీ క్లినిక్స్, క్యాన్సర్ డే కేర్ సెంటర్లు, ట్రాన్స్‌జెండర్ల కోసం మైత్రి క్లినిక్స్, గాంధీ ఆసుపత్రిలో ఉచిత ఐవీఎఫ్ సేవలు అందుబాటులోకి తెచ్చామని మంత్రి గుర్తుచేశారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను సెకండరీ హెల్త్ కేర్‌గా మార్చబోతున్నట్టు మంత్రి ప్రకటించారు. త్వరలోనే నూతన హెల్త్ పాలసీని

# అబుదాబిలో బిజెపి నేత నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి

## అబుదాబీలోని బాప్స్ స్వామినారాయణ హిందూ మందిరాన్ని కుటుంబ సభ్యులతో సందర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** అబుదాబీలో ఇటీవల నిర్మితమైన అద్భుతమైన బాప్స్ స్వామినారాయణ హిందూ మందిరాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు కేంద్ర మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి గారితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో నెలకొన్న దైవికమైన, ప్రశాంతమైన వాతావరణం మనసును ఆధ్యాత్మికంగా ఉల్లాసపరిచిందని ఆయన తెలిపారు.ఒక ముస్లిం దేశంలో ఇంత గొప్ప హిందూ దేవాలయం నిర్మించబడటం భారతీయ సంస్కృతి, సర్వమత సమభావం, సహనశీలతకు నిదర్శనమని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక దేవాలయ నిర్మాణానికి దోహదపడ్డ గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీకి, అలాగే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు హిస్ హైనెస్ షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

భారతీయ శిల్పకళకు ప్రతీకగా, అత్యంత సుందరమైన ఆర్కిటెక్చర్‌తో ఈ మందిరాన్ని నిర్మించారని,ఇది భారతదేశ ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప కట్టడమని ఆయన అన్నారు. ఈ దేవాలయంలో రాధా--కృష్ణులు, సుభద్ర--జగన్నాథుడు,శ్రీ వెంకటేశ్వర స్వామి,శ్రీ సీతా రామ లక్ష్మణ ఆంజనేయులు,అయ్యప్ప స్వామితో పాటు స్వామినారాయణ మూర్తి ప్రతిష్ఠించబడటం భక్తులకు అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తోందని



వివరించారు.ఈ మందిరం ప్రపంచవ్యాప్తంగా హిందూ ధర్మం,భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పే అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# వాడబలిజ క్యాలండర్ అవిష్కరించిన నాయకులు

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హక్కులు కల్పించాలి - తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్

**ప్రజావినికిడి,(వాజేడు):జనవరి14,**
మండల కేంద్రంలో పెద్దగొల్లగూడెం గ్రామంలో మంగళవారం ఓడబలిజ క్యాలెండర్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథిలుగా ములుగు జిల్లా మత్స్యశాఖ అధికారి తెలంగాణ రాష్ట్ర ఓడబలిజ కమిటీ,జిల్లా కమిటీ,మండల కమిటీ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ వాడబలిజ అధ్యక్షులు దర్ర దామోదర్ మాట్లాడుతూ,ఓడబలిజ కులస్తులు అందరూ ఐక్యతగా ఉండాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హక్కులు కల్పించాలని,ఓడబలిజ సంఘం పుట్టి 25 సంవత్సరాలు అవుతుందని గుర్తు చేశారు.గోదావరి నది నాసిక్ లో పుట్టిందని, 1465 కిలోమీటర్ల మేర ఓడ బలిజ కులస్తులు విస్తరించి ఉన్నారని తెలిపారు.ఓడబలిజ కులస్తులను గుర్తించి కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వాలు అన్ని విధాలు ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్,రాష్ట్ర



మాజీ అధ్యక్షులు చింతూరి వెంకట్రావ్,అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడెంకి చందు,ఉపాధ్యక్షులు గార ఆనంద్,వ్యావస్థాపకులు డేనార్జన్ సీనియర్ నాయకులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్,బొల్లె నరేష్,అల్లిసూరిబాబు, ములుగుజిల్లా ఉపాధ్యక్షులు



గార తిరుపతి,మండల అధ్యక్షులు గార నాగార్జునరావు,వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడెంకి చందు,మండల అధికారి ప్రతినిధి బొల్లె నారాయణ,ములుగు జిల్లా అధ్యక్షులు గార మహేష్,కోశాధికారి పానేం సురేష్,గౌరారపు రాంప్రసాద్,గార సాంబశివరావు, పినపాక మండల అధ్యక్షులు గగ్గూరి ఖాదర్ బాబు,బోట నాగేష్,సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,మహిళలు,వాడబలిజ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# లాల్‌సింగ్ తండాలో రెండు నెలల పసికందు అమ్మివేత

## పట్టణ సీఐ విజయ్‌కుమార్ ప్రెస్‌మీట్‌లో వెల్లడించిన వివరాలు

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని లాల్‌సింగ్ తండాలో రెండు నెలల పసికందు మాయమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పట్టణ సీఐ విజయ్‌కుమార్ ప్రెస్‌మీట్‌లో వెల్లడించిన వివరాల ప్రకారం,లాల్‌సింగ్ తండాకు చెందిన రేణుక--వినోద్ దంపతులకు నవంబర్ 2025లో శిశువు జన్మించింది.అయితే జనవరి 1,2026 నుంచి పసికందు కనిపించకపోవడంతో అనుమానం వ్యక్తం చేసిన అంగన్‌వాడీ టీచర్ చింటూ, షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు అందుకున్న పోలీసులు,ఐసీడీఎస్



అధికారులు,ఆపరేషన్ స్మైల్ టీమ్‌తో కలిసి కేసును సమగ్రంగా దర్యాప్తు చేశారు.ఈ క్రమంలో ఇన్ముల్ నర్వ గ్రామానికి చెందిన గోవింద్ అనే వ్యక్తి ద్వారా పసికందును మరొకరికి అమ్మివేసినట్టు ప్రాథమికంగా గుర్తించారు.

ఈ ఘటనకు సంబంధించి పసికందు తల్లిదండ్రులు, మధ్యవర్తిగా వ్యవహరించిన గోవింద్‌పై చైల్డ్ ట్రాకింగ్



సెక్షన్‌తో పాటు బీఎన్ఎస్ యాక్ట్ సెక్షన్ 143 ప్రకారం కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఈ కేసులో ఇంకెవరి పాత్ర ఉందన్న అంశాలపై లోతుగా దర్యాప్తు జరుగుతుందని,పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

# వృత్తుల సమస్యల పరిష్కారానికి సిపిఐ పోరాటాలు చేస్తూనే ఉంటుంది



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
అన్ని వర్గాల ప్రజలు, వృత్తుల సమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు చేస్తూనే, ఆ సమస్యలను తమ ఎంఎల్ఏ,ఎమ్మెల్సీలు చట్టసభలో ప్రస్తావిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశాలు ఎక్కువ రోజులు జరిగితే మరిన్ని ప్రజా సమస్యలను చట్ట సభల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. 'దున్నేవాడికి భూమి' అనే నినాదానికి ఎంత ప్రధాన్యత ఉన్నదో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం నినదించిన 'గీసేవాడిదే చెట్టు' అనే నినాదానికి అంతే ప్రధాన్యత ఉన్నదని, ఇప్పటికీ ప్రజల మనసులో ఉండిపోయిందని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. సిపిఐ సీనియర్ నాయకుడు చాడ వెంకట రెడ్డి,సిపిఐ ఎం.ఎల్.సి నెల్లికంటిసత్యంతో కలిసి పల్లా వెంకట రెడ్డి హైదరాబాద్ మఖ్దూంభవన్ మంగళవారం క్యాలెండరు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ బొమ్మగాని ధర్మభిక్షం తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా గీత పనివారల సంఘాన్ని విస్తరించారని,అనేక ఉద్యమాలను చేపట్టారని తద్వారా అనేక హక్కులను సాధించారని గుర్తు చేశారు.నీరా శీతలపానియంగా మారాలన్న బొమ్మగాని ధర్మభిక్షం కోరిక అమలులోనికి వచ్చినప్పటికీ,మరింత క్షేత్రస్థాయిలోకి వెళ్లాల్సి ఉందన్నారు.నీరాను స్టార్ హోటల్స్ లో కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి జూపల్లి హామీనిచ్చిన విషయాన్ని పల్లా వివరించారు.చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బొమ్మగాని ధర్మభిక్షం తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘాన్నిస్థాపించి అనేక పోరాటాల ద్వారా హక్కులను సాధించారని గుర్తు చేశారు.

# క్వార్టర్ ఫైనల్ కి చేరిన సైకో టీం



**ప్రజావినికిడి,(వాజేడు):జనవరి14:** చంద్రుపట్లలో ఈనెల 2 వ తేదిన మొదలైన అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్ కి చేరిన జట్లు సోమవారం జరిగిన క్వార్టర్ ఫైనల్ లో సిపిఎల్ మేనేజ్ మెంట్ టీం నీ ఓడించి సెమీస్ బెర్తు కన్ఫర్మ్ చేసుకున్నారు మొదట బ్యాటింగ్ చేసిన మేనేజెంట్ సిపిఎల్ టీమ్ వారు పది ఓవర్స్ లో 85 పరుగులు చేయగా,86 పరుగుల లక్ష్యం తో బరిలోకి దిగిన సైకో కింగ్స్ టీం ఓపెనర్ ప్రవీణ్ అద్భుత ఇన్నింగ్స్(14 బాల్స్ లో 46 రన్స్)తోమెరవగా , 8ఓవర్లు లో 86 పరుగులు చేసి విజేతగా నిలిచారు.ఈ మ్యాన్ ఆఫ్ ధ మ్యాచ్ గా ప్రవీణ్ సైకో టీం కెప్టెన్ లక్ష్మన్ టీం సభ్యులను అభినందించారు.

# వాహనదారులు అధిక వేగం ప్రమాదకరం

### రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

### యువతకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన - పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్



**ప్రజావినికిడి, (వాజేడు):జనవరి14** మండల కేంద్రంలో పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ధర్మారం గ్రామంలో యువతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న అరివ్ అలివ్ 2026 రోడ్డు భద్రతా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్ అవగాహన కల్పించారు.ఎస్సై మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలను తగ్గించడం,ప్రాణ నష్టాన్ని నివారించడం, ప్రతి పౌరుడిలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రవర్తనను పెంపొందించడమేనని తెలిపారు.రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు, కుటుంబ సభ్యులను, బంధువులను కోల్పోతున్నరని,దురదృష్టకర పరిస్థితుల నేపథ్యంలోప్రతి ప్రయాణం సురక్షితంగా ప్రతి వ్యక్తి సజీవంగా గమ్యానికి చేరుకోవాలని అన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్,కారు వాహన దారులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని,వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని,మద్యం సేవించి వాహనం నడపకూడదని,అత్యవసర పరిస్థితుల్లో 112 నంబర్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్,యువత,ఆటో డ్రైవర్లు,ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పురపాలిక పారిశుధ్య కార్మికురాలు సవాళ్ల లక్ష్మమ్మను సన్మానించిన ఎంపీ డీకే అరుణ



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం ఋషికేష్ ఆధ్వర్యంలో షాద్ నగర్ మున్సిపాలిటీలో గడిచిన 25 సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికురాలుగా షాద్నగర్ మున్సిపాలిటీలో రాత్రనకా పగలనకా కష్టపడి పనిచేసి ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్య సాధనలో భాగంగా స్వచ్ఛ్ భారత్ మరియు స్వచ్ఛ్ షాద్ నగర్ లక్ష్యంగా సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన సవాళ్ల లక్ష్మమ్మను సన్మానించిన మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు అయిన డీకే అరుణమ్మ,అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,డాక్టర్ విజయకుమార్, మణికొండ రంగయ్య గౌడ్,కందూరు మనోహర్ రెడ్డి, కక్కునూరు వెంకటేష్ గుప్తా, చంది మహేందర్ రెడ్డి, అమడాపురం నరసింహ,పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్,ప్యాట అశోక్,వంశీకృష్ణ,మఠం ఋషికేష్,చెట్ల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## షాద్ నగర్ డీసీపీ శిరీష - రాయికల్ గ్రామంలో రోడ్డు భద్రత వారోత్సవాలు




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రోడ్డు పై వాహనాలు నడుపుతున్న ప్రతి ఒక్కరు తప్పకుండా సరైన జాగ్రత్తలు,ట్రాఫిక్ నియమాలు పాటించాలని షాద్ నగర్ డీసీపీ శిరీష అన్నారు.మంగళవారం ఫరక్ నగర్ మండలంలోని రాయికల్ గ్రామంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ డిసిపి శిరీష హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ,అన్ని కేసుల కంటే రోడ్డు ప్రమాదాల కేసులే ఎక్కువగా ఉన్నాయని, యుక్త వయసులో రోడ్డు ప్రమాదాలలో మరణించి తల్లిదండ్రులకు తీరని శోకం మిగులుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డుపై వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని తెలిపారు.రోడ్డు ప్రమాదాల విషయంలో పోలీస్ డిపార్ట్మెంట్లో సపరేట్ వింగ్ ఉందని ప్రతి గ్రామంలో రోడ్డు ప్రమాదాలపై రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసిపి లక్ష్మీనారాయణ,సీఐ విజయ్ కుమార్,ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్,ఎస్సై సుశీల తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రోగుల సహాయకులకు అన్నదానం



**ప్రజావినికిడి, (నాంపల్లి):** ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు,వారి సహాయకులకు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) నేడు అన్నదాన కార్యక్రమం చేశారు.అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి వారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ సేవలో భాగంగా ఈ వారం కూడా డాక్టర్ ముజీబ్ స్వయంగా పాల్గొని రోగులకు భోజనం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చికిత్స కోసం వచ్చే పేద రోగులకు అలాగే వారి సహాయకులకు ఆకలి బాధలు కలగకూడదనే ఉద్దేశంతో ప్రతి వారం ఈ అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని, ఈ సేవా యజ్ఞం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ కస్తూరి వెంకట్,హైదరాబాద్ (సిటీ)యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. శ్రీకాంత్,కార్యదర్శి శ్రీ కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్, హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏ.వి.శ్రీధర్ పాల్గొన్నారు.వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర క్లాస్-ఐవి ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఖాదర్ బిన్ హసన్,ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆస్పత్రి యూనిట్ ప్రెసిడెంట్ శివ కుమార్,ఉస్మాన్ అలీ,రామకృష్ణ,వహీద్ తదితరులు పాల్గొని రోగులకు సేవలు అందించారు.

# పిల్లలకు ఉచితంగా గాలి పటాలు



**ప్రజావినికిడి, (అంబర్ పేట్):** సంక్రాంతి పండుగ సందర్భంగా అంబర్ పెట్ డివిజన్ న్యూ పటేల్ నగర్ లో పిల్లలకు గాలిపటాలను ఉచితంగా అంబర్ పెట్ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మహేష్ ముదిరాజ్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అంబర్ పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,అంబర్ పేట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్,పార్టీ నాయకులకు,అంబర్ పెట్ డివిజన్ ప్రజలకు భోగి,సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పిల్లలకు పతంగులను అందజేశారు. పిల్లలందరూ బిల్డింగ్ ల పై నుండి గాలిపటాలను ఎగురువేసే సమయంలో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు రంగు ఉదయ్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు చేగురి దినేష్,సద్దాం హుస్సేన్, అక్షయ్,ఫెరోజ్, రాహుల్,ఫయాజ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇషాన్ పోలీ క్లినిక్ తరపున అందరికీ
# భోగి,సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు

**ప్రజావినికిడి,(కొత్త పేట):**
కొత్తపేట్ డివిజన్ పరిధి అల్కాపురి పార్కు ఎదురుగా ఉన్న డాక్టర్లు ప్రముఖ ఆర్తో సర్జన్, స్పైన్ ఎండోస్కోపీ సర్జన్,జాయింట్ రిప్లేస్మెంట్ సర్జన్ టీ.వీ తేజస్ కుమార్ గైనకాలజిస్ట్, ఇన్ఫర్టిలిటీ స్పెషలిస్ట్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ శిరీష తేజస్ ఇషాన్ పోలి క్లినిక్ తరపున
తెలుగు ప్రజలందరికీ భోగి సంక్రాంతి కనుమ శు భాకాంక్షలు తెలియజేశారు.భోగితో భోగభాగ్యాలు కలగాలని,సంక్రాంతితో సుఖశాంతులు కలగాలని కనుమతో కార్యసిద్ధి కలగాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరారు.



# సహస్రచండీ మహాయాగానికి ఈటల రాజేందర్ కు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కిఆహ్వానం..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**లోక కల్యాణం కోసమై , దేశ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో జగన్మాత సేవలో మెల్లూరి నవీన్ శర్మ నిర్వహణలో రాగన్నగూడ మెయిన్ రోడ్ సాగర్ హైవే నందు దాదాపుగా 8 ఎకరాల స్థలంలో నిర్వహించబడుతున్న మహారుద్ర సహిత సహస్రచండీ మహాయాగానికి విచ్చేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు మేడ్చల్ జిల్లా ఇంచార్జి సామ రంగారెడ్డి కి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి,శర్మ పార్టీ బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి అఖిల్ మరియు తదితరులు ఉన్నారు.

# ఆడ శిశవును అంగట్లో అమ్మేశారు..

**మూడోసారి ఆడపిల్ల పుట్టడమే కారణం..**
**రూ.3 లక్షల విక్రయించిన తల్లిదండ్రులు..**
**అంగన్వాడీ టీచర్ ద్వారా వ్యవహారం వెలుగులోకి..**
**కేసు నమోదు చేసిన షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్..**
**పాత్రధారులు సూత్రధారులు ఎవరో.. పోలీసుల దర్యాప్తు..**
**షాద్ నగర్ లో మరో సంచలనం..**



**ప్రజావినికిడి,,(షాద్ నగర్):**
మూడో సంతానంగా కూడా ఆడపిల్ల పుట్టిందన్న కారణంగా తల్లిదండ్రులు ఏకంగా ఓ పసికందును అమ్మకానికి పెట్టారు.
ఓ ప్రబుద్ధుడు ఆ పసికందుకు ఖరీదు కట్టి రూ.3 లక్షలకు కొనుగోలు చేశాడు.. అంగన్వాడీ టీచర్ ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారంలో రంగంలోకి దిగిన పోలీసులు ఆడ శిశువును ఐసిడిఎస్ అధికారులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే ఫరూక్ నగర్ మండలం లాల్ సింగ్ తండాకు చెందిన రేణుక, వినోద్ దంపతులకు గత నవంబర్ 9వ తేదీన హైదరాబాద్ జజ్జిఖానాలో ఆడ శిశువుకు జన్మించింది. ఇంతకుముందే వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.మూడోసారి కూడా మగపిల్లాడు పుడతాడు అనుకుంటే ఆడపిల్ల పుట్టింది. దీనితో ఆడపిల్లను ఎలాగైనా వదిలించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆ చిన్నారికి ఖరీదు కట్టారు.కేశంపేట మండలం వేముల నర్వ గ్రామానికి చెందిన గోవిందు అనే వ్యక్తి ఆ పసికుందును కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చాడు. రూ. మూడు లక్షలకు పాపను కొనుగోలు చేసినట్లు సమాచారం. అయితే ప్రతి నెల పిల్లల ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు వెళ్లిన అంగన్వాడీ టీచర్ చింటు అసలు సంగతి గ్రహించి ఐసిడిఎస్ అధికారులకు సమాచారం అందించడంతో వారు పోలీసులను సంప్రదించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ కు ఐసిడిఎస్ అధికారిని ఉదయ సంబంధిత అంగన్వాడి సిబ్బందితో పాటు సూపర్వైజర్ విజయలక్ష్మి చేరుకొని అసలు విషయాలను పోలీసులకు తెలిపారు. పట్టణ సీఐ విజయకుమార్ రంగంలోకి దిగి విచారణ చేయగా పసికందును విక్రయించిన మాట వాస్తవమేనని తేలింది. దీనితో గోవిందును అదుపులోకి తీసుకొని పసికందును స్వాధీనం చేసుకొని ఐసిడిఎస్ అధికారులకు అప్పగించారు. ఐసిడిఎస్ అధికారులు పసికందులు శిశు విహార్ కు తరలించారు.కేసు ఇంకా విచారణలో ఉందని,పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని సిఐ విజయ్ కుమార్ తెలిపారు.

**పాత్రధారులు సూత్రధారులు ఎవరు..?**
పసికందు విక్రయం వ్యవహారం షాద్ నగర్ నియోజకవర్గంలో సంచలనంగా మారింది. వ్యవహారం వెనుక ఎవరెవరు ఉన్నారు పాత్రధారులు ఎవరు సూత్రధారులు ఎవరు కనిపెడతావని పోలీసులు చెబుతున్నారు. గతంలో చిల్డ్రన్స్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ పేరిట మూడు దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో పసికందుల విక్రయాలు ఒకప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన సంగతి విధితమే. తాజాగా ఈ వ్యవహారం మళ్లీ ఈ ప్రాంతంలో తెరమీదకు రావడంతో మరోసారి గిరిజనులలో ఈ అంశం బాధను రేకెత్తిస్తుంది. పసికందులు విక్రయించడం వెనుక ఎవరు ఉన్నారు? ఎప్పటినుండి ఈ దందా కొనసాగుతుంది అనే





కోణంలో పోలీసులు విచారణ జరుగుతున్నట్టు సమాచారం. ఇప్పటివరకు ఎంతమంది చిన్నారులను ఈ ప్రాంతంలో విక్రయించారు తేలాల్సి ఉంది.
అమ్మినవారు వీలైతే కొన్నవారు ఎవరు వారి వివరాలను కూడా పోలీసులు గోప్యంగా ఉంచారు.త్వరలోనే వీరి వివరాలు కూడా మీడియా ముందుకు వస్తాయి. ఇంతమంది ముఠాగా ఏర్పడి పసిపిల్లల విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా జరగడం వెనుక గుట్టురట్టు చేస్తే మరిన్ని సంచలన విషయాలు వెలుగు చూసే అవకాశాలు లేకపోలేదు.

## షాద్ నగర్ లో నేటి నుండి ప్రారంభమైన
# బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల దరఖాస్తులు

**బిజెపి పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్**

**ప్రజావినికిడి,(షాదనగర్):**త్వరలో మున్సిపాలిటీ లో జరగబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసేందుకు షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో నాయకులు దరఖాస్తు చేసుకోవచ్చని భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్ తెలిపారు. మంగళవారం నుండి ప్రారంభమైన ఈ దరఖాస్తుల ప్రక్రియ ఈనెల 16 వరకు కొనసాగుతుందని వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి



గడపకు చేరవేయాలనే ప్రధాన లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ సైనికులు పనిచేస్తారని వెల్లడించారు.ఈ దరఖాస్తులను జనవరి 13,14,15 తేదీలలో (మూడు రోజుల పాటు) స్వీకరించనున్నట్లు తెలిపారు.పోటీ చేస్తున్నటువంటి అభ్యర్థులు సీఎస్కే కాలనీ,విల్లా నెంబర్ 670,భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు.ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయదలచిన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాలనే లక్ష్యంతో పార్టీ ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు.ఈ నిర్ణయం ఎంపీ డి.కె.అరుణమ్మ, మార్గదర్శకత్వంలో తీసుకోవడం జరిగిందని వెల్లడించారు.

# కంసాన్ పల్లి గిరయి గుట్ట బీటి రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..

## గిరాయిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న వీర్లపల్లి..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలో పార్టీలు,రాజకీయాలు ఎన్నికల సమయంలో మాత్రమే ఉండాలి.. మిగతా సమయంలో పార్టీలకు అతీతంగా అందరం కలిసి నడుద్దాం..గ్రామాలను, తండాలను అభివృద్ధి వైపు నడిపిద్దాం.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి-గిరాయి గుట్ట తాండ మధ్య రూ.2కోట్ల విలువైన బీటీ రోడ్డు పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అభివృద్ధి పనుల విషయంలో అందరూ సహకరించాలని, కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టకుండా వారికి సహకరిస్తే వేగంగా పనులు పూర్తవుతాయని వెల్లడించారు.గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అదేవిధంగా
షాద్ నగర్,కొత్తూరు మున్సిపాలిటీలను కూడా వార్డుల వారీగా అభివృద్ధి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. నూతనంగా ఎన్నుకున్న సర్పంచ్ లకు ఆయన అభినందించడంతోపాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో చించోడు-కంసాన్ పల్లి మధ్యన రెండు లైన్ల బీటీ రోడ్డు ప్రారంభమవుతుందని,ఇందుకోసం మూడు కోట్లు మంజూరు అయ్యాయని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా భీమారం-కంసాన్ పల్లి రహదారిని కూడా బాగు చేస్తామని హామీ ఇచ్చారు.



**స్వామి దర్శనం మహాభాగ్యం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

గిరాయి గుట్ట తండాలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఎంతో ప్రాధాన్యత కలిగిన పురాతన ఆలయం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం రోజు స్వామివారిని దర్శించుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన వెల్లడించారు.ఈ ఆలయ అభివృద్ధికి గతంలో తాము కూడా సహకరించామని, అయితే బూర్గుల రామకృష్ణారావు కుటుంబానికి చెందిన వారు ఈ ఆలయానికి అన్ని విధాల సహకరించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. తాండాకైనా, ఆలయానికైనా తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి,మాజీ మండల పరిషత్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, రాయికల్ శ్రీనివాస్,సుదర్శన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన దేవుని బండ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ ముదావత్ శ్రీను





**ప్రజావినికిడి,(షాద్ నగర్)**
:ఫరుక్ నగర్ మండలంలోని దేవుని బండ తండాలో క్రికెట్ టోర్నమెంట్లో అందరూ మంచిగా ఆడాలి మన తాండకు మంచి పేరు తీసుకురావాలి,డిప్యూటీ సర్పంచ్ బాదావత్ శ్యామ్ లాల్,సంక్రాంతి సందర్భంగా దేవుని బండ తండా గ్రామపంచాయతీ లో ఈరోజు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ యొక్క టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవుని బండ తండా సర్పంచ్ ముడవత్ శ్రీను ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ యువత ఈ దేశానికి రాష్ట్రానికి ఆదర్శవంతంగా ఉండాలని నియోజకవర్గంలోనే మనది పెద్ద తండా అంటూ యువకులకు సూచించారు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉద్యోగ రంగంలో వ్యాపార రంగాల్లో ఎదగాలని దానికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ మీకు ఉంటుందని వారు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ బాదావత్ శ్యామ్లాల్, గ్రామ సెక్రెటరీ గీతా,వార్డు సభ్యులు మరియు భోజనాల స్పాన్సర్ చందు,టెంట్ హౌస్ స్పాన్సర్ సూర్య,బ్యాట్ స్పాన్సర్స్ డి ఈశ్వర్,ఎం సురేష్,టీషర్ట్స్ జె నరేష్,పి.బాలాజీ మేఘనాథ్ డిజె స్పాన్సర్ ఎం.శంకర్, ఈవినింగ్ స్నాక్స్ స్పాన్సర్ ఏం పవన్,
బి శంకర్..ఈ కార్యక్రమంలో ఆరు టీముల ప్లేయర్స్ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# విజయవాడ రహదారిలో కొనసాగుతున్న రద్దీ

**భారీగా వాహనాల రాకతో ట్రాఫిక్ జామ్**

హైదరాబాద్,**జనవరి13పజావినికిడి,**
సంక్రాంతి సెలవులు రావడంతో పట్నం పల్లె బాట పట్టింది. శనివారం నుంచే స్కూళ్లకు సెలవులు ప్రకటించడంతో ఆదివారం వరకు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడాయి. ఎల్బీ నగర్, ఎంజీబీఎస్, జేబీఎస్, శివారులోని ఉప్పల్ రింగ్ రోడ్, కూకట్?పల్లి, ఆరంఘర్ చౌరస్తా, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, లింగంపల్లి, ఎల్బీ నగర్, దిల్ సుఖ్ నగర్ ,హయత్ నగర్ లోని బస్టాండ్లలో ప్రయాణికులు కిక్కిరిసిపోయారు.ఇక సెలవులు ప్రకటించిన నాలుగు రోజుల తర్వాత కూడా నేషనల్ హైవేలపై రద్దీ తగ్గలేదు. కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్ ప్లాజా



దగ్గర నాలుగోరోజు కూడా వాహనాల రద్దీ ఉండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.ఇప్పటికే దాదాపు 30 లక్షల మందికి పైగా ప్రయాణికులు సిటీని వదిలి ఊళ్లకు వెళ్లారని సమాచారం. టోల్ గేట్ల దగ్గర ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా నివారణ చర్యలు చేపట్టారు పోలీసులు. ప్రతి 3 సెకండ్లకు ఒక్కొక్క వాహనం కదిలేలా ఏర్పాట్లు చేపట్టారు టోల్ సిబ్బంది. టిజిఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినా జనం భారీగా తరలివస్తుండటంతో ఆదివారం బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూడాల్సి వచ్చింది. ఇదే అదనుగా ప్రైవేటు వెహికల్స్ భారీగా చార్జీలు పెంచి అందినకాడికి దోచుకుంటున్నారు. ప్రయాణికులు భారీగా తరలిరావడంతో ఆయా రూట్లలో ట్రాఫిక్ స్తంభించింది. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అర్టీసీ ఏర్పాట్లు చేసిందని అధికారులు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా వెళ్లే ప్రయాణికుల కోసం బస్సుల సంఖ్య పెంచినట్లు తెలిపారు అధికారులు.

# తెలుగు రాష్ట్రాల మధ్య వైసీపీ, బీఆర్ఎస్ చిచ్చు పెడుతున్నాయి

**: పట్టాభిరామ్ ఫైర్**

విజయవాడ,**జనవరి13పజావినికిడి,**
తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించి, రాజకీయ లబ్ధి పొందడమే లక్ష్యంగా వైసీపీ, బీఆర్ఎస్ పార్టీలు ఉమ్మడి కుట్రకు పాల్పడుతున్నాయని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రంగా ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రెండు పార్టీలు తమ స్వార్థ రాజకీయాల కోసం తెలుగు ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాయని మండిపడ్డారు. చంద్రబాబు రెండు రాష్ట్రాలు బాగుండాలని ఆలోచిస్తే, వైసీపీ–బీఆర్ఎస్ మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.ఈ కుట్రలో భాగంగానే వైసీపీ, బీఆర్ఎస్ పార్టీల అధికారిక పత్రికలైన 'సాక్షి', 'నమస్తే తెలంగాణ' సమన్వయంతో పనిచేస్తూ ప్రజలను రెచ్చగొట్టేలా తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నాయని పట్టాభిరామ్ ఆరోపించారు. “తెలంగాణ నీటికి చంద్రబాబు అడ్డుపడుతున్నారని 'నమస్తే తెలంగాణ' రాస్తుంది. అదే సమయంలో, రాయలసీమకు ద్రోహం చేసి తెలంగాణకు న్యాయం చేస్తున్నారని 'సాక్షి' కథనం ప్రచురిస్తుంది. రెండు పత్రికలు, రెండు పార్టీలు, రెండు కుటుంబాలు కలిసి తెలుగు ప్రజలను మోసం




చేస్తున్నాయి” అని ఆయన దుయ్యబట్టారు.
గతంలో ఇరు పార్టీల మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందాన్ని పట్టాభిరామ్ గుర్తుచేశారు. “పోలవరం ప్రాజెక్టు ఎత్తు ఒక మీటర్ తగ్గించుకుంటే ఏమవుతుందని కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడితే, అప్పటి సీఎం జగన్ ఖండించకపోగా ఆయన్ను పొగడ్తలతో ముంచెత్తారు. జగన్ పుట్టినరోజున తాడేపల్లి ప్యాలెస్ ముందు కేసీఆర్, కేటీఆర్ ఫొటోలతో ఫ్లెక్సీలు కడతారు. ఇలాంటి బంధం రాష్ట్ర ప్రయోజనాల కోసం కాకుండా, కేవలం వారి రాజకీయ మనుగడ కోసమే” అని విమర్శించారు.
రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలోనూ ఈ రెండు పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని పట్టాభి ఆరోపించారు. “ఈ ప్రాజెక్టును తామే ఆపామని హరీశ్ రావు, సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నా... జగన్ వారిని ప్రశ్నించకుండా, కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం వెనుక మ్యాచ్ ఫిక్సింగ్ ఉంది. 'నీ రాష్ట్రంలో నువ్వు డ్రామా ఆడు, నా రాష్ట్రంలో నేను ఆడుతా' అన్నట్లుగా జగన్, కేసీఆర్ వ్యవహరించారు. ఈ ప్రాజెక్టుపై ఎన్జీటీ అభ్యంతరం వ్యక్తం చేసినప్పుడు జగన్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదు? కేవలం డీపీఆర్ అంటూ రూ.1000 కోట్లు దోచుకున్నారు” అని ఆరోపించారు.
హైదరాబాద్‌లోని తన ఆస్తులు, ప్యాలెస్‌లను కాపాడుకోవడం కోసమే జగన్.. బీఆర్ఎస్ నేతలతో దోస్తీ చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆయన అన్నారు. కేవలం విందులు, చేపల పులుసు కోసమే తప్ప, రాష్ట్ర ప్రయోజనాల కోసం జగన్ ఏనాడూ పనిచేయలేదని విమర్శించారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు వద్దని, చర్చల ద్వారా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నదే తమ కూటమి ప్రభుత్వ విధానమని పట్టాభి స్పష్టం చేశారు. వైసీపీ, బీఆర్ఎస్ కుట్రలను ప్రజలు గత ఎన్నికల్లోనే గ్రహించి బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదని, ప్రజలు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబుకు భారీ ఊరట!

**స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కీలక పరిణామం..**

**స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో నిధుల దుర్వినియోగం ఆరోపణలతో కేసు**

**ఈ కేసులో 53 రోజుల పాటు జైల్లో ఉన్న చంద్రబాబు**

**కేసును కొట్టేసిన విజయవాడ ఏసీబీ కోర్టు**

విజయవాడ**జనవరి13పజావినికిడి,**
స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఆయనతో పాటు మరో 36 మందిపై నమోదైన క్రిమినల్ కేసును విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం సోమవారం కొట్టివేసింది. కేసులో ఎలాంటి సాక్ష్యాధారాలు లభించలేదని, ఇది 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట' (వాస్తవ దోషం) అని నిర్ధారిస్తూ రాష్ట్ర నేర పరిశోధన విభాగం (సీఐడీ) దాఖలు చేసిన తుది నివేదికను



న్యాయస్థానం ఆమోదించింది. ఈ నిర్ణయంతో నిందితులపై ఉన్న అభియోగాలన్నీ రద్దయ్యాయి.
గత ప్రభుత్వ హయాంలో ఇదే కేసులో 2023 సెప్టెంబర్ 9న చంద్రబాబును సీఐడీ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆయన సుమారు 53 రోజుల పాటు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. అనంతరం హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.
చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ.3,300 కోట్ల ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని, తద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.300 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని గత ప్రభుత్వం ఆరోపించింది. ఈ ఆరోపణల నేపథ్యంలోనే సీఐడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది.
తాజాగా కేసును మూసివేయడానికి ముందు తమ వాదనలు వినాలంటూ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కె. అజయ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్టు తోసిపుచ్చింది. సీఐడీ నివేదిక సంతృప్తికరంగా ఉందని భావించిన న్యాయస్థానం, కేసును పూర్తిగా మూసివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ కేసులో చంద్రబాబు సహా మొత్తం 37 మంది నిందితులు పూర్తిగా అభియోగాల నుంచి విముక్తి పొందారు.


# సిఎం రేవంత్‌పై వ్యాఖ్యలపై నొచ్చుకున్న తలసాని

**ఆవేశంతో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా**

**సికింద్రాబాద్‌పై రాజీలేని పోరాటం చేస్తాం**

**ఈ నెల 17న శాంతి ర్యాలీ చేపడుతున్నట్లు తలసాని ప్రకటన**

హైదరాబాద్, **జనవరి 13వ జావినికిడి**,
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో. దీనిపై తలసాని స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. మంగళవారం నాడు తలసాని మాట్లాడుతూ.. 'సికింద్రాబాద్‌ను ముక్కలు ముక్కలుగా చేస్తే ముక్కలుగా చేస్తా' అనే మాటల్లో ఆవేశం తప్ప వేరే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో




ఉన్నవారంటే తనకు గౌరవం ఉందని ఆయన తెలిపారు. తమ ప్రాంతాన్ని కాపాడుకోవడం తప్ప వేరే ఉద్దేశం లేదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలుసుకోవాలని సూచించారు. 220ఏళ్ల చరిత్ర గల సికింద్రాబాద్ ఇమేజ్‌ను దెబ్బతీసే కుట్రలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం పోరాటం చేస్తున్నామని వివరించారు. సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ప్రకటించి తీరాల్సిందేనని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఈ అంశంపై నిరసనగా ఈ నెల 17న భారీ శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ర్యాలీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమై క్లాక్ టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ మీదుగా ఎంజీ రోడ్‌లోని గాంధీ విగ్రహం వరకు సాగుతుందని వెల్లడించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటన సాధించేందుకు ఈ ర్యాలీ నిర్వహించనున్నట్లు తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.సికింద్రాబాద్‌ను ముట్టుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని.. కానీ సికింద్రాబాద్‌లోని పలు పోలీస్ స్టేషన్లు మల్కాజిగిరి జోన్లో కలిపింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు తలసాని. అలాగే సికింద్రాబాద్ పరిధిలోని పలు డివిజన్‌లను మల్కాజిగిరి జోన్ పరిధిలోని బోయిన్ పల్లి సర్కిల్‌లో చేర్చారని ఆరోపించారు. సికింద్రాబాద్ జీహెచ్ఎంసీలోనే ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన తప్పుడు ప్రకటన ప్రజలను మభ్యపెట్టడానికే అంటూ విమర్శించారు.

# చైనా మంజా విక్రయాలపై నివేదిక ఇవ్వండి

**హైదరాబాద్ సిపిని ఆదేశించిన మానవహక్కుల కమిషన్**

హైదరాబాద్,**జనవరి13పజావినికిడి,**):చైనా మంజా విక్రయాలు, వినియోగంపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయింది. దీనిపై ఫిబ్రవరి 26లోగా పూర్తి నివేదిక సమర్పించాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్‌ను ఆదేశించింది. తెలంగాణాలో బ్యాన్ చేసిన చైనా మాంజా వాడకం వల్ల జరుగుతున్న గాయాలు, మరణాలపై హ్యూమన్ రైట్స్ అడ్వకేట్ ఇమ్మానేని రామారావు తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌లో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 30న దాఖలైన ఈ పిటిషన్‌లో.. చైనా మాంజా పూర్తిగా నిషేధించాలని, విక్రయాలు, ఉపయోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని రామారావు కోరారు. పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా చైనా మాంజా వల్ల తీవ్రమైన గాయాలు, మరణాలు సంభవిస్తున్నాయి. కీసరలో జశ్వంత్ రెడ్డి అనే ఓ బాలుడు తీవ్ర గాయాలపాలయ్యాడు, షమ్షేర్‌గంజ్‌లో జమీల్ అనే వ్యక్తి మెడచుట్టూ లోతైన కోతపడి సుమారు 22 కుట్లు పడ్డాయి. ఈ మాంజా గాజు లేదా మెటల్ కోటింగ్‌తో తయారవుతుంది. దీనిని పతంగుల పోటీల్లో ఉపయోగిస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరమైనది అని పిటిషనర్ విన్నవించారు. చైనా మాంజాపై పూర్తి నిషేధం అమలు చేయాలని.. ఈ-కామర్స్ వెబ్‌సైట్లలో దీని అమ్మకాలపైనా చర్యలు తీసుకోవాలని పిటిషనర్లు కోరుతున్నారు. కాగా.. ఇటీవల హైదరాబాద్ పోలీసులు చైనా మాంజా విక్రయాలపై దాడులు చేసి, రూ.1.24 కోట్ల విలువైన స్టాక్ సీజ్ చేశారు. 143 మందిని అరెస్ట్ చేశారు.

-----------

# సమ్మక్క జాతరకు రానున్న సిఎం రేవంత్

**మేడారం జాతర రూట్‌లో మరమ్మత్తులు**

ములుగు,**జనవరి13పజావినికిడి,**;సమ్మక్క– సారలమ్మలను దర్శించుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే కొత్త దారికి అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. సీఎం నేరుగా హెలీప్యాడ్ నుంచి కాన్వాయ్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ మీదుగా దేవస్థానం ముందు ప్రధాన ద్వారం వద్దకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో సీఎం వచ్చే దారికి భక్తుల క్యూలైన్‌గా మార్చేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. దీంతో సీఎం రాకతో భక్తుల దర్శనాలు నిలిపివేసి వారు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా కొత్త దారిని ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే మహాజాత రకు మేడారం వచ్చే భక్తుల సౌకర్యాల్లో భాగంగా స్నాన ఘట్టాలకు అధికారులు పెయింటింగ్ పనులు ప్రారంభించారు. మెట్లు శుభ్రంగా ఉండే విధంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. సమ్మక్క– సారలమ్మలను దర్శించుకోవ డానికి తరలివచ్చే భక్తులకు అధికారులు ఉచితంగా తాగు నీరు సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో ట్రాక్టర్ ద్వారా ట్యాంకులు ఏర్పాటు చేసి అందజేస్తున్నారు.

-----------

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుదిజాబితా ప్రకటన

**మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు**

**26,80,014 మంది మహిళా ఓటర్లతో వారిదే అగ్రస్థానం**

**నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు**




హైదరాబాద్,**జనవరి13పజావినికిడి,** తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలకశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మొత్తం ఎన్నికల పర్వంలో రిజర్వేషన్ల ప్రక్రియ అత్యంత కీలకం కావడంతో అధికారులు దీనిని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే.

# తెలుగు లోగిళ్లలో భోగి..భాగ్యం!



విజయవాడ,**జనవరి13ప్రజావినికిడి,** భారతీయయ సంస్కృతిలో పండగలది విశేష స్థానం. ప్రత ఇపండగకూ పరమార్థం ఉంది. ఇందులో కాలనుగుణంగా పండగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భోగి,సంక్రాంతి, కనుమ అన్నవి దక్షిణాయం నుంచి ఉత్తరాయణ ప్రయణానికి సూచికగా గుర్తించాలి. సూర్య గమనం ముందు ఇదో విశేషం.దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవుట వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చిందనే ప్రచారం ఉంది. శాస్త్రీయ కారణాల ప్రకారం, సూర్యుడు దక్షిణయానం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగు తుంది. ఈ చల్లని వాతావరణాన్ని తట్టుకునేందుకు, చలి బాధలను తప్పించుకునేందుకు, దక్షిణా యానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు.. ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుంటూ భోగి మంటలను వేస్తారు. భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిందని చరిత్ర ద్వారా తెలుస్తోంది. భోగం అంటే సుఖం. పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని.. దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు.. శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా భోగి రోజునే. ఇంకోవైపు ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు చెబుతారు. అంతేకాదు రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. అందుకే ఈరోజు భోగి పండుగను జరుపుకుంటారు. జనవరి నెలలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి సాధారణంగా చలి మంటలను వేసుకుంటారు. కానీ భోగి మంటలనేవి కేవలం చలి తీవ్రత నుంచి తప్పించుకునేందుకు మాత్రమే కాదు.. ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వేస్తారు. సంక్రాంతి పండక్కి సరిగ్గా నెలరోజుల ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే భోగి మంటల్లో వేస్తారు. వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మనకు శ్వాసకోశకు సంబంధించిన అనేక రోగాల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుంది. అందుకే భోగి మంటలను ప్రతి పలెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కులాలకు అతీతంగా అందరినీ ఒకేచోట చేర్చి, ఐక్యమత్యం పెంచడంలో కూడా భోగి ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవునికి గౌరవం ఇచ్చినట్టు భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారుల తలపై భోగి పళ్లను పోస్తారు. ఇదే రోజున బదరీ వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా బదరీ పళ్ల(రేగు పళ్లు)తో అభిషేకం చేశారు. అవే కాలానుగుణంగా వచ్చిన మార్పులో భోగి పళ్లుగా మారాయి. వీటితో పాటు పూలు, శనగలు కూడా కలిపి చిన్నారులపై వేయడం వల్ల వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చాలా మంది నమ్ముతారు. సంక్రమణ మహాపర్వానికి ముందు రోజుకి ఒక ప్రాధాన్యం ఉంది. దీనికి భోగిపర్వం అని పేరు. అయితే భోగము అనే మాటకు అర్థం ఏమిటంటే అనుభవము అని. ఆనందంగా దేనిని అనుభవిస్తామో లేదా దేనిని అనుభవించడం వల్ల ఆనందం పొందుతామో దానిని భోగము అనాలి. అలాంటి భోగములు అనుభవించవలసిన రోజుని భోగి అంటారు. నిజమైన ఆనందాన్ని అనుభవించడమే నిజమైన భోగం. ఒక్కొక్కరికి ఒక్కొక్కటి ఆనందం. సామాన్యుల ఆనందాలు వేరు. వాళ్ళకి లౌకిక విషయాలు దొరికితే అది భోగం. ఆ విషయంతో విసుగు కలిగితే మరో విషయం లభించాలని. కానీ ఏది లభిస్తే మరి ఇంకేదీ కావాలని అనిపించదో, ఏది పరిపూర్ణమైన ఆనందమో అదే నిజమైన భోగం. అలాంటి భోగం యోగం వల్లనే లభ్యం అవుతుంది. అందుకే యోగులే భోగులు కాగలరు. అలాంటి దివ్య భోగం ఈరోజున అమ్మ గోదాదేవి ఆండాళ్ళమ్మ పొందినది. అదేమిటంటే పరమాత్మ ప్రాప్తి. రంగనాథుని చేపట్టినది. రంగనాథుని అనుగ్రహాన్ని పొందినది. రంగనాథుని సాంగత్యం అనబడేటటువంటి ఆ కైవల్యానందం అనే భోగాన్ని అమ్మ పొందినది కనుక ఈరోజు భోగి అనే పేరు భక్తి సాంప్రదాయం పరంగా నిర్వచించేవారు చెబుతారు. సరిగ్గా ఈ రోజుతో ధనుర్మాసం పూర్తి అవుతున్నది. తర్వాతు రీహ్యా నుంచి మకర మాసం వస్తున్నది సౌరమానం ప్రకారంగా. ఈ ధనుర్మాస వ్రతమంతా ఈరోజు పూర్తి జరిగి దాని ఫలితంగా అమ్మవారు స్వామియొక్క అనుగ్రహాన్ని పొందినది.భోగి లేదా భోగి పండుగ అనునది ఆంధ్రులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అంటారు. చలికాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి. ఈ రోజున ఆంధ్రులు మంటలు వేసి చలికాచుకుంటారు, ఈ మంటలనే భోగి వ ం ం ట ల ం అంటారు. భోగిమంటలకు ఎక్కువగా తాటిఆకులను ఉపయోగిస్తారు. ఈ ఆకులను భోగికి కొన్ని రోజుల ముందే కొట్టుకొని తెచ్చి భోగిమంటల కొరకు సిద్ధం చేసుకుంటారు. అనేక ప్రాంతాలలో ప్రత్యేకంగా భోగిమంటల కొరకు తాటాకు మోపులను ఇళ్ళవద్దకే తెచ్చి విక్రయిస్తున్నారు. వీటితో పాటు మంటలలో మండగల పనికిరాని పాత వస్తువులను ముందురోజు రాత్రికి సిద్ధం చేసుకుంటారు. తెల్లవారుజామున సాధారణంగా 3 గంటల నుంచి 5 గంటల మధ్యన ఎవరి ఇంటి ముందువారు ఈ మంటలు వేయడం ప్రారంభిస్తారు. పండుగ నెలలో ముగ్గులు ప్రతిరోజు వేస్తారు, కాని భోగి రోజు ముగ్గు ఒక ప్రత్యేకత. రోజు వేసే ముగ్గుల కన్నా ఈ రోజు మరింత అందంగా రంగు రంగుల రంగవల్లికలేస్తారు. భోగి పండుగ రోజు పిల్లలపై భోగి పలు పండ్లు పోసి ఆశీర్వదిస్తారు, అందుచేత ఈ పళ్ళను భోగి పళ్ళు అంటారు, భోగి పళ్ళ ఆశీర్వాదాన్నీ శ్రీమన్నారాయణుడి ఆశీస్సులుగా భావిస్తారు. కొన్ని ప్రాంతాలలో భోగి రోజున రైతులు తమ సాగుభూమికి ఆనవాయితీగా కొంతమేర సాగునీరు పారించి తడి చేస్తారు, ఒక పంట పూర్తయిన తదుపరి మళ్ళీ పంట కొరకు సాగుభూమిలో నీరు పారించడాన్ని పులకేయడం అంటారు, ఆనవాయితీగా భోగి రోజున పులకేయడాన్ని భోగి పులక అంటారు.

## భోగి పళ్లు పోయడం తెలుగువారి ఆచారం
## పిల్లల్లో గ్రహపీడ పోవాలనే భోగి పళ్ల వ్యవహారం

**:తెలుగు ప్రజలు జరుపుకొనే ముఖ్యమైన పండుగ సంక్రాంతి. ఈ పండుగను మూడు రోజుల పాటు ఘనంగా జరుపుకొంటారు. ఈ మూడు రోజుల్లో తొలి రోజును భోగి పండుగగా.. రెండో రోజును మకర సంక్రాంతి పండుగగా.. మూడో రోజును కనుమ పండుగగా పిలుస్తారు. అయితే.. ఈ భోగి పండుగ రోజు ఆచరించే ప్రధానమైన ఆచారాల్లో భోగి మంటలు వేయడమే కాకుండా భోగి పళ్లు పోయడం కూడా ఉంటుంది. భోగి పండుగ రోజు సాయంత్రం పెద్దలు తమ ఇంట్లోని ఐదు లేదా ఆరేళ్లలోపు చిన్నారుల తలపై రేగుపళ్లు పోస్తారు. వీటినే భోగి పళ్లు అంటారు. ఈ భోగి పండ్ల కోసం రేగు పండ్లు, చెరుకు గడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణెలు తీసుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శనగలు, చిటికెడు పసుపు, కొన్ని బియ్యం కూడా కలుపుతారు. ఈ భోగి పండుగ రోజున సాయంత్రం పూట చుట్టుపక్కల ఉండే పెద్దవాళ్లను పిలిచి వారితో పిల్లలకు దిష్టి తీయిస్తారు. గుప్పిట నిండా భోగి పళ్లు తీసుకుని మూడుసార్లు పిల్లల చుట్టూ తిప్పి తలపై పోస్తారు. వాటిని పిల్లలు ఆనందంగా ఏరుకుంటారు.భోగి పీడ తొలగాలంటే శాస్త్రం ఒక ఉపదేశం చేసింది. అదేమిటంటే.. చెరుకు ముక్కలు, రేగు పండ్లు, పైసలు ఈ మూడింటిని కలిపి చిన్న పిల్లల్ని కూర్చోబెట్టి దిగదుడుపు తీసి తలపై నుంచి కిందకి వదిలేస్తారు. ఇలా చేయడం వల్ల భోగి పీడ తొలగిపోయి.. వాళ్లు భోగం అనుభవించడానికి కావల్సిన శక్తిని పొందుతారని నమ్మిక. సాధారణంగా చిన్న పిల్లలకు నర దృష్టి , గ్రహపీడ కలుగుతూ ఉంటుంది. చిన్న పిల్లల తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. కాబట్టి తలపై భోగి పండ్లు పోసి ఆ బ్రహ్మరంధ్రాన్ని ప్రేరేపితం చేస్తే పిల్లల్లో జ్ఞానం పెరుగుతుంది. అంతే కాకుండా భోగి పండ్లను విష్ణుమూర్తి స్వరూపంగా భావిస్తారు. కాబట్టి రేగి పళ్ళు పిల్లల తలపై పోయడం వల్ల శ్రీమన్నారాయణుడి ఆశీస్సులు లభిస్తాయని, పిల్లలపై ఉన్న చెడు దృష్టి తొలిగిపోతుందని చెబుతారు. అంతే కాకుండా సూర్యభగవానుడి ఆశీస్సులు పిల్లలకి ఉండాలనే సూచనగా కూడా ఈ భోగి పళ్లు పోస్తారు. ఇంకా రేగు పళ్ళతో పాటు బంతిపూల రెక్కలని కూడా వాడటం వల్ల పిల్లల చుట్టుపక్కల ఉండే క్రిములు మాయమైపోతాయట. క్రిములను చంపడమేనది బంతిపూలకి ఉన్న ప్రాథమిక లక్షణంగా చెబుతారు. అంతే కాకుండా చర్మ సంబంధమైన వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించే లక్షణం కూడా వీటికి ఉంటుందట**



# విగ్రహ రూపంలో ఉన్న స్వామిని పరిణమాడిన గోదాదేవి

**నేడు శ్రీరంగంలో అత్యంత వైభవంగా గోదా కళ్యాణం**

శ్రీరంగం,**జనవరి13ప్రజావినికిడి,** తిరుప్పావై, గోదాదేవి కళ్యాణానికి తమిళనాడులోని శ్రీరంగం విశేష ప్రాధన్యం ఉంది. మిగతా కళ్యాణాలతో పోలిస్తే గోదా రంగనాథుల కళ్యాణానికి ఒక విశేషం ఉంది. అన్ని కళ్యాణోత్సవాలతో స్వామికి వైభవం ఉంటే గోదా రంగనాథుల కళ్యాణంలో మాత్రం వైభవం అంతా అమ్మ గోదా దేవికే ఉంటుంది. విష్ణుచిత్తుని కూతరుగా పెరిగిన అమ్మవారు శ్రీరంగనాథుడిని వలచి వరించి స్వామిలో ఐక్యం చెందిన ఇతిహాస పురాణం ఉంది. మిగిలిన దేవతా కళ్యాణోత్సవాలతో పోలిస్తే గోదా రంగనాథుల గోదా కళ్యాణం ప్రత్యేకతకు రెండు కారణాలు ఉన్నాయి. గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి, ఆ ఆచరించిన దాన్ని మన దాకా ఆచరించేట్టుగా చేసింది అందుకే 'పాడియరుళవల్ల పల్-వళై యాయ్' అని అంటుంటాం. తాను ఆచరించిన దాన్ని ఎంతో కాలం దాక ఆచరించగలిగేట్టుగా ప్రబంధాన్ని అందించింది. అది గోదా దేవి గొప్పతనం. ఇది వరకు ఇలాంటి వ్రతాన్ని గోపికలు చేసారు కానీ వారు తరువాతి వారికి ఏమి అందించలేదు శ్రీకృష్ణుని అనుభవాన్ని పొంది ఊరుకున్నారు. గోదాదేవి నిత్యం ఆచరించి తెలియచేసిన కీర్తనలే తిరుప్పావై పాశురాలుగా ప్రసిద్ధి చెందాయి. సీతమ్మ రామచంద్రుణ్ణి వివాహమాడి ఊరుకుంది, పద్మావతి అమ్మవారు శ్రీనివాసున్ని వివాహమాడి ఊరుకుంది, కానీ గోదాదేవి ఒక్కో పాటలో మనం ఏం తెలుసుకోవాలి, ఎలా తెలుసుకోవాలి, ఎలా ఆచరించాలో చెప్పింది. సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుణ్ణి తనవంటి కదిలే రూపంలోనే వివాహ మాడారు. కానీ గోదా దేవి మానవకన్యగా ఉంటూ విగ్రహ స్వరూపుడైన రంగనాథున్ని వివాహమాడింది. ఆ వైభవమే తిరుప్పావైగా నెలరోజులు సాగిన తరవాత భోగి రోజు గోదాకళ్యాణంతో ముగిస్తారు. తన ఆచరణతో విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలేట్టు చేసుకుంది. ఇదే అమ్మవారి యొక్క గొప్పతనం. మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని, అది దైవమని విశ్వసించి, మనం చెప్పినట్లుగా మనం పిలిచినట్లుగా అది కదలగలుగుతుంది, పలకగలుగుతుంది అనే విశ్వాసాన్ని ఆండాళ్ తల్లి నిరూపించి చూపించింది. 'ఉలగనిల్ తోత్రమాయ్ నింద్ర శుడరే తుయిలెరాయ్', అంది అమ్మ అంటే లోకంలో కంటికి కనిపించేట్టుగా విగ్రహరూపంలో ఉండే భగవంతుడా! ఆ విగ్రహ రూపంలో నీ ప్రభావము అనుపమానము, అసమానము అని విశ్వసిస్తున్నాను అని చెప్పి భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. మూడు పనులు చేసి విగ్రహరూపంలో ఉండే భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. అవి కృష్ణమ్ ఉద్భోధ్య, కృష్ణమ్ అధ్యాపయంతి మరియూ 'కృష్ణమ్ బలాత్కృత్య భూంక్తే'. ఆయన ఏమి ఉలకకుండా పడుకుంటే మేల్కొల్పింది. చిన్న పిల్లవాడికి బెత్తం చూపి పాఠం చెప్పినట్లుగా, మనల్ని బాగుచేయడానికి, మనం తెలుసుకోవలసిన విషయాలని మనకి ఆయన ఎట్లా తెలిసేట్టు చేయాలో ఆయనకి పాఠాలు నేర్పింది. అంతే కాదు స్వామి విగ్రహరూపంలో ఉన్నా ఆయన్ని నిర్బంధించి, బంధించి, ఆయన్ని పొందింది. అందుకే ఎక్కడో శ్రీవిల్లిపుత్తూరులో ఆండాళ్ ఉంటే, శ్రీరంగంలో ఉన్న స్వామి స్పందించి అర్చకులని, రాజుని అమ్మని తీసుకురమ్మని ప్రేరేపించి రప్పించుకున్నాడు. విగ్రహంలో ఉన్న స్వామితో వివాహమని తెలియగానే జనాలు తండోపతండాలుగా తరలి వచ్చి ఆశ్చర్యపోయినందుకే ఆ



వీదికి చిత్ర వీది అనే పేరు ఏర్పడిపోయింది. తరువాత వీది ఉత్తరవీది, అక్కడ ఉన్న స్వామి అమ్మని వివాగమాడి గోదాదేవిని తనలో చేర్చుకున్నాడు. మానవకన్యగా ఉన్న ఆండాళ్ తల్లిని ఉత్సవ మూర్తిగా మలచి తానూ ఉత్సవ మూర్తిగా శ్రీవిల్లిపుత్తూరులో కలిసి ఉన్నాడు. శ్రీరంగనాథున్ని వివాహమాడటంతో సీతారాములకే ఇలవేల్పు అయ్యింది. సీతారాములకి తరువాతి కాలంలో అవతరించినా వారికి ఇలవేల్పు అవడం అమ్మ గొప్పతనం. ఈ సందర్భంగా శ్రీరంగంలో గోదా కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

# నేటితో ముగియనున్న ధనుర్మాస వ్రతం


## నెలరోజులుగా వైష్ణవాలయాల్లో తిరుప్పావై పఠనం

తిరుమల,**జనవరి13ప్రజావినికిడి,** సూర్యుడు ఏడాదిలో ప్రతి నెలా ఒక్కో రాశిలో సంచరిస్తుంటాడు. సౌరమానం ప్రకారం సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ నెలను ఆ రాశి పేరుతో పిలుస్తారు. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించి మళ్లీ మకర రాశిలోకి వెళ్లే వరకూ ఉన్న సమయమే ధనుర్మాసం. దక్షిణాయనం దేవతలకు రాత్రి. ఉత్తరాయణం పగలు. ఉత్తరాయణం ముందు వచ్చే ధనుర్మాసం దేవతలకు బ్రాహ్మీ సమయం. సూర్యదేవుడు ధనుస్సురాశిలో ప్రవేశించడంతో మొదలై భోగిపండుగ రోజువరకూ, సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించేంతవరకూ ఉండే మాసం ధనుర్మాసంగా ఆచరించారు. వైష్ణవ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసం ఇది. అందుకు గత నెల రోజులుగా వైష్ణవాలయాల్లో తిరుప్పావై ప్రవచనాలు సాగాయి. భోగిరోజు గోదా కళ్యాణంతో ధనుర్మాస ఉత్సవాలు ముగుస్తాయి. ఈ మాసమంతా వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదాదేవి రచించిన 'తిరుప్పావై' ని ఈ మాసం రోజులు పఠించారు. ముఖ్యంగా కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల రోజులు సుప్రభాతానికి బదులుగా తిరుప్పావైని పఠించారు. అటువంటి పవిత్రమైన ధనుర్మాసంలో శ్రీమహావిష్ణువును 'మధుసూదనుడు' అనే పేరుతో పూజించడం ఆనవాయితీ. శ్రీరగంలో ధనుర్మాస ఉత్సవాలకు ప్రత్యేకత ఉంది. అక్కడి శ్రీరంగనాథుడి కోవెలలో ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ధనుర్మాసం మొత్తం ఇంటి ముందు ఆవుపేడను కలిపిన నీటిని చల్లి బియ్యపుపిండితో అందమైన



ముగ్గులు పెట్టి, ముగ్గుల మధ్యలో ఆవు పేడతో చేసి, పసుపు, కుంకుమలు, వివిధ పూలను అలంకరించిన గొబ్బిళ్ళను ఉంచాలి. ఈ విధంగా చేయడం వల్ల కన్యకు మంచి భర్త లభిస్తాడు, సౌభాగ్యం కలకాలం వర్ధిల్లుతుంది అని నమ్మకం. గోదాదేవి కల్యాణం, కాత్యాయని, శ్రీవ్రతం చేస్తే సకలశుభాలు కలుగుతాయని భక్తులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తెల్లవారుజామున నిద్రలేచి భక్తిశ్రద్ధలతో ప్రతిమను తయారుచేసి నారాయణుడి ఆవాహన పూజలు చేస్తారు. రోజూ పూజకు పంచామృత స్నానం, తులసి దళాలతో అర్చన, నైవేద్యాలుగా నెయ్యి, బియ్యం, బెల్లం, మిరియాలు, పెసరపప్పు, పొంగలి, జీలకర్ర వేసి తయారు చేసిన నైవేద్యాన్ని సమర్పించాలి. ధనుర్మాసం ప్రారంభమైన నాటి నుంచి పక్షం రోజులు ఈ నైవేద్యాలను, మిగిలిన పక్షం రోజులు దద్ధోజనాన్ని నైవేద్యంగా సమర్పించాలి. సూత, శౌనకాది మహామునులు వ్రత విధానాన్ని బోధించినట్లు పురాణాలు వెల్లడిస్తున్నాయి. ధనస్సు సంక్రమణం మొదలు మకర సంక్రమణం వరకు వ్రతాన్ని ఆచరిస్తారు. దీనిని కాత్యాయనీ వ్రతంగా కొందరు ఆచరిస్తారు. ధనుర్మాసంలో గోదారంగనాథ స్వామిని ఆరాధించడం మూలంగా సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ మాసంలో పాశురాలను చదవడం వల్ల ఎంతో పుణ్యఫలం లభిస్తోంది. ధనుర్మాస వ్రతం ఆచరించడం వలన చాలా పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. మాసం రోజులు భగవంతుడిని ఆరాధించి పుణ్య ఫలాలను పొందాలని పండితులు సూచిస్తున్నారు

# రెండో వన్డేలో టీమిండియాలో భారీ మార్పులు



● నేడు రాజ్‌కోట్‌లో భారత్, న్యూజిలాండ్‌ల మధ్య రెండో వన్డే ● ఇప్పటికే సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఇండియా

రాజ్‌కోట్‌లో భారత్, న్యూజిలాండ్‌ల మధ్య నేడు జరగనున్న రెండో వన్డే మ్యాచ్ చాలా ప్రత్యేకం. మొదటి మ్యాచ్ గెలిచిన ఇండియా ఇప్పటికే సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత జట్టు రెండో మ్యాచ్ కూడా గెలిస్తే, 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0తో తిరుగులేని ఆధిక్యాన్ని సాధిస్తుంది. మరో వన్డే మిగిలి ఉండగానే సిరీస్ సొంతం చేసుకుంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత క్రికెట్ టీమ్ మేనేజ్‌మెంట్ పటిష్టమైన, బ్యాలెన్స్‌డ్ టీమిండియా ప్లేయింగ్ ఎలెవెన్‌ను బరిలోకి దించాలని చూస్తోంది. అయితే, రెండో వన్డేకి ముందు భారత జట్టుకు ఒక ఎదురుదెబ్బ తగిలింది. ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ గాయం కారణంగా సిరీస్ నుంచి వైదొలిగాడు. వడోదరలో జరిగిన తొలి వన్డేలో బౌలింగ్ చేస్తుండగా సుందర్‌కు సైడ్ స్ట్రెయిన్ సమస్య వచ్చింది. ఆ తర్వాత మెడికల్ టీం సలహా మేరకు మిగిలిన రెండు మ్యాచ్‌లకు విశ్రాంతి ఇచ్చారు. సుందర్ లేకపోవడం జట్టు కూర్పుపై కొత్త చర్చకు దారితీసింది. వాషింగ్టన్ సుందర్ సిరీస్ నుంచి దూరం కావడంతో భారత జట్టు 26 ఏళ్ల ఆయుష్ బదోనిని వన్డే జట్టులోకి తీసుకుంది. ఇప్పుడు రాజ్‌కోట్‌లో బదోనికి భారత్ తరపున వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం లభించనుంది. ఇండియాకు 5వ స్థానంలో పరుగులు చేయగల, బౌలింగ్ లో కూడా సహాయపడే ఆల్ రౌండర్ అవసరం ఉంది. బదోని ఈ విభాగానికి సరిగ్గా సరిపోతాడు.ఆయుష్ బదోని దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్నాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో ఢిల్లీ తరపున బ్యాట్, బాల్ రెండింటితోనూ సహకరించాడు. రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో కీలక సమయాల్లో వికెట్లు తీసి తన ఆల్ రౌండ్ ప్రతిభను కూడా ప్రదర్శించాడు. అతని వద్ద ఆఫ్ స్పిన్ బౌలింగ్ ఎంపిక ఉంది, ఇది రాజ్‌కోట్ పిచ్‌పై ఉపయోగకరంగా ఉంటుంది.జట్టులో నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్ వంటి ప్రత్యామ్నాయాలు కూడా ఉన్నాయి. అయితే రెడ్డి ఒక ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ మరియు జట్టు ఇప్పటికే ముగ్గురు ఫాస్ట్ బౌలర్లతో బరిలోకి దిగే యోచనలో ఉంది. అదే సమయంలో, జురెల్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ మరియు బౌలింగ్ చేయడు, ఇది జట్టు సమతుల్యతను దెబ్బతీస్తుంది.

# టీ20ల్లో కొత్త చరిత్ర సృష్టించనున్న వైభవ్ సూర్యవంశీ

భారత క్రికెట్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకే ఒక్క పేరు మార్మోగిపోతుందొ అదే వైభవ్ సూర్యవంశీ. బీహార్‌కు చెందిన ఈ 14 ఏళ్ల కుర్రాడు తన బ్యాటింగ్ విధ్వంసంతో ప్రపంచ క్రికెట్ దిగ్గజాలను సైతం ఆశ్చర్యపరుస్తున్నాడు. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి, అతి పిన్న వయసులో సెంచరీ చేసిన ఆటగాడిగా ఇప్పటికే చరిత్ర సృష్టించిన వైభవ్, ఇప్పుడు మరో భారీ ప్రపంచ రికార్డుపై కన్నేశాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 1000 పరుగుల మైలురాయిని చేరుకోవడానికి అతను కేవలం 299 పరుగుల దూరంలో ఉన్నాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ తన టీ20 కెరీర్‌లో 18 ఇన్నింగ్స్‌లలో 701 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే.. ఏకంగా 204.37 స్ట్రైక్ రేట్‌తో అతను బ్యాటింగ్ చేస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన మ్యాచుల్లో 62 సిక్సర్లు, 53 ఫోర్లు బాదాడు. ఇప్పుడు అతను తన తదుపరి 5 ఇన్నింగ్స్‌లలో 299 పరుగులు సాధిస్తే, ప్రపంచంలోనే అత్యంత వేగంగా 1000 టీ20 పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా షాన్ మార్ష్, బ్రాడ్ హాడ్జ్ లతో కలిసి అగ్రస్థానంలో నిలుస్తాడు. ఒకవేళ కేవలం 4 ఇన్నింగ్స్‌లలోనే ఈ పరుగులు చేస్తే, అతను ఈ రికార్డుకు ఏకైక యజమాని అవుతాడు. ప్రస్తుతం టీ20ల్లో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రికార్డు ఆస్ట్రేలియా ఆటగాళ్లు షాన్ మార్ష్, బ్రాడ్ హాడ్జ్ (చెరో 23 ఇన్నింగ్స్‌లు) పేరిట ఉంది. వారి తర్వాత మాథ్యూ హేడెన్ (24 ఇన్నింగ్స్‌లు) ఉన్నాడు. భారతీయుల విషయానికి వస్తే, దేవదత్ పడిక్కల్ 25 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించి టాప్‌లో ఉన్నాడు. ఇప్పుడు వైభవ్ గనుక తన ఫామ్‌ను కొనసాగిస్తే వీరందరి రికార్డులు కనుమరుగవ్వడం ఖాయం. ముఖ్యంగా ఐపీఎల్ 2026 సీజన్ వైభవ్ కెరీర్‌కు అత్యంత కీలకం కానుంది. కేవలం ఐపీఎల్ లేదా దేశీయ క్రికెట్ మాత్రమే కాదు, త్వరలో జరగనున్న ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌లో కూడా వైభవ్ సూర్యవంశీ భారత జట్టులో కీలక ఆటగాడిగా ఉన్నాడు. ఆయుష్ మాత్రే సారథ్యంలో టీమిండియా బరిలోకి దిగుతుండగా, వైభవ్ తన మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్‌కు ఆరోసారి ప్రపంచకప్ అందిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఇటీవల ఆసియా కప్‌లో కేవలం 32 బంతుల్లోనే సెంచరీ బాదిన వైభవ్, అదే ఊపును కొనసాగిస్తే 1000 పరుగుల ప్రపంచ రికార్డు సాధించడం అతనికి పెద్ద కష్టమేమీ కాదు.



# చరిత్ర సృష్టించేందుకు రోహిత్ శర్మ సిద్ధం



భారత క్రికెట్ జట్టు మాజీ సారథి, 'హిట్ మ్యాన్ణ రోహిత్ శర్మ మరో అరుదైన మైలురాయిని అందుకునేందుకు సిద్ధంగా ఉన్నాడు. న్యూజిలాండ్‌తో రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో నేడు జరగనున్న రెండో వన్డే ఇంటర్నేషనల్ (మ్యాచ్‌లో రోహిత్ సరికొత్త చరిత్ర సృష్టించే అవకాశముంది. వన్డే ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ శర్మ ప్రస్తుతం దూసుకుపోతున్నాడు. ఇప్పటివరకు 280 వన్డేల్లో 272 ఇన్నింగ్స్ ఆడిన రోహిత్, 49.11 సగటుతో మొత్తం 11,542 పరుగులు చేశాడు. ఈ రెండో వన్డేలో రోహిత్ మరో 38 పరుగులు చేస్తే, దక్షిణాఫ్రికా దిగ్గజ ఆల్ రౌండర్ జాక్వెస్ కల్లిస్ (11,579 పరుగులు) రికార్డును అధిగమిస్తాడు. తద్వారా వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఎనిమిదవ ఆటగాడిగా రోహిత్ నిలుస్తాడు.కేవలం పరుగులే కాదు, హాఫ్ సెంచరీల విషయంలోనూ రోహిత్ ఒక ముఖ్యమైన మైలురాయికి దగ్గరగా ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేస్తే, వన్డేల్లో అత్యధిక సార్లు 50ం స్కోర్లు చేసిన ఆటగాళ్ల జాబితాలో భారత దిగ్గజం రాహుల్ ద్రవిడ్‌తో (95 హాఫ్ సెంచరీలు) సమానంగా ఎనిమిదో స్థానంలో నిలుస్తాడు. ప్రస్తుతం రోహిత్ ఖాతాలో 94 యాభై ప్లస్ స్కోర్లు ఉన్నాయి.ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రికీ పాంటింగ్ వంటి దిగ్గజాలు రోహిత్ కంటే ముందున్నారు.వడోదరలో జరిగిన మొదటి వన్డేలో రోహిత్ శర్మ 26 పరుగులకే వెనుదిరిగినప్పటికీ, భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. అయితే, రాజ్‌కోట్ స్టేడియంలో టీమ్ ఇండియా రికార్డు 2020 నుంచి అంత ఆశాజనకంగా లేదు. ఈ నేపథ్యంలో, రోహిత్ తన వ్యక్తిగత రికార్డులతో పాటు జట్టుకు సిరీస్ విజయాన్ని అందించాలని అభిమానులు కోరుకుంటున్నారు. న్యూజిలాండ్‌తో రెండో వన్డేకు భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ఎల్ రాహుల్ (కీపర్), శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, అర్షదీప్ సింగ్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, ఆయుష్ బదోని.

# బెంగళూరు వరుసగా రెండో విజయం

మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 9 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. యూపీ నిర్దేశించిన 144 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ 12.1 ఓవర్లలో అలవోకగా ఛేదించింది. గ్రేస్ హారిస్ (85 పరుగులు; 40 బంతుల్లో) ధనాధన్ ఇన్నింగ్స్‌కు తోడు స్మృతి మంధాన (47లి పరుగులు) రాణించింది. యూపీ బౌలర్లలో షిఖా పాండేకు 1 వికెట్ దక్కింది. ఓ మోస్తారు ఛేదనలో ఆర్సీబీ దూకుడుగా ఆడింది. ముఖ్యంగా ఆర్సీబీ ఓపెనర్ గ్రేస్ (85 పరుగులు; 40 బంతుల్లో 10ఇ4, 5ఇ6) ధనాధన్ ఇన్నింగ్స్‌తో రఫ్ఫాడించింది. ముఖ్యంగా డాటిన్ వేసిన ఆరో ఓవర్‌లో హారిస్ చెలరేగింది. వరుసగా 4, 6, 4, 6, 6, 4 బాది 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసింది. ఆమెకు తోడుగా స్మృతి కూడా ఆకట్టుకుంది. ఈ ఇద్దరి జోరుకు ఆర్సీబీ 10 వికెట్ల తేడాతో నెగ్గేలా కనిపించింది. కానీ జట్టు స్కోర్ 137 పరుగుల వద్ద హారిస్ భారీ షాట్‌కు ప్రయత్నించి శిఖా బౌలింగ్‌లో ఔటైంది. ఆ తర్వాత రిచా ఘోష్ (4) మ్యాచ్ పూర్తి చేసింది. అంతకుముందు యూపీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. దీప్తి శర్మ (45లి పరుగులు; 35 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), డియాంద్రా డాటిన్ (40లి; 37 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. మెగ్ లానింగ్ (14 పరుగులు), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (20 పరుగులు), హర్లీన్ డియోల్ (11 పరుగులు) పరుగులు చేశారు. ఒక దశలో 7 ఓవర్లకు 39/1తో ఉన్న యూపీ తర్వాత ఎనిమిది బంతుల వ్యవధిలో 4 వికెట్లు కోల్పోయింది. దీంతో యూపీ 50 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో దీప్తి, డాటిన్ యూపీని ఆదుకున్నారు. ఈ జోడీ ఐదో వికెట్‌కు 70 బంతుల్లో 93 పరుగులు జోడించింది. ఆర్సీబీ బౌలర్లలో నాదైన్ డి క్లెర్క్, శ్రేయాంక పాటిల్ చెరో 2, లారెన్ బెల్ 1 వికెట్ దక్కించుకుంది. ఆర్సీబీకి ఇది వరుసగా రెండో విజయం కాగా, యూపీకి వరుసగా రెండో ఓటమి.



# రిటైర్మెంట్ ప్రకటించిన ఆస్ట్రేలియా కెప్టెన్ అలీసా హీలీ

ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ అలీసా హీలీ తన రిటైర్మెంట్ ప్రకటించడం క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. భారత్‌తో జరగనున్న సిరీస్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్-బై చెప్పబోతున్నట్లు ఆమె స్వయంగా వెల్లడించింది. ఆటపై ఉండాల్సిన పోటీతత్వం తగ్గిందని భావించడం వల్లే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు హీలీ పేర్కొంది. ఈ నిర్ణయాన్ని మంగళవారం జరిగిన ఓ పాడ్‌కాస్ట్‌లో తెలిపింది. ఫిబ్రవరి 15 నుంచి భారత్‌తో ప్రారంభమయ్యే సిరీస్ మ్యాచ్ ఆమెకు చివరిది. ఇందులోభాగంగా 3 టీ 20, 3 వన్డేలు, పెర్త్ వేదికగా 1 టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. తన కెరీర్‌ను స్వదేశంలో భారత్ జట్టుపై ముగించడం ఆనందంగా ఉందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. "ఆస్ట్రేలియా తరఫున ఆడటం అంటే నాకు చాలా ఇష్టం. కానీ ఆటపై ముందు నుంచి ఉన్న పోటీ తత్వం ఇప్పుడు లేదు. అందుకే ఆట నుంచి రిటైర్ అవ్వాలని నిర్ణయించుకున్నాను. భారత్‌తో ఇక ముందు జరిగే టీ 20 మ్యాచ్‌లో నేను ఆడటంలేదు. కానీ స్వదేశంలో భారత్‌తో ఆఖరి సారిగా వన్డే ,టెస్ట్ మ్యాచ్‌లను ఆడే అవకాశం నాకు లభించినందుకు చాలా సంతోషంగా ఉంది" అని అలీసా హీలీ తెలిపారు.హీలీ తమ టీమ్ అందరినీ, వారితో కలిసి ఆడే ఆటను, అలానే జెర్సీని ఎంతో మిస్ అవుతానని తెలిపింది." నా జట్టుతో కలిసి ఆడే ఆట, చేసే అల్లరిని, నా గేమ్‌ను చాలా మిస్ అవుతాను. రిటైర్ అయిన తర్వాత నా దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉండదు. చివరి సారిగా ఈ జెర్సీని ధరించి ఆడే అవకాశం లభించినందుకు నేను కృతజ్ఞురాలిని" అని హీలీ అన్నారు. తాను గత కొన్ని సంవత్సరాలుగా గాయాలతో పోరాడటం చేస్తున్నట్లు, అది మానసికంగా తీవ్ర ప్రభావం చూపిందని హీలీ చెప్పింది. "కొన్ని గాయాల కారణంగా, నేను కొన్నిసార్లు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దాని కారణంగా ఆడేటప్పుడు శక్తి క్రమంగా తగ్గిపోయేది. ఈ క్రమంలో మళ్లీ పుంజుకోవడం కష్టంగా మారింది" అని తెలిపింది. వయసు పెరిగే కొద్దీ ఇంతకు ముందు ఉన్నంత పోటీ తత్వం తనలో లేదని క్రమంగా తగ్గుతుందని అమె అన్నారు. "నాలో మ్యాచ్ ఆడాలలన్న పోటీతత్వం ఉండేది. నేను



పోటీపడాలనుకుంటాను, గెలవాలనుకుంటాను , మైదానంలో నన్ను నేను సవాల్ చేసుకోవాలనుకుంటాను. కానీ నాకు కొంచెం వయసు పెరిగే కొద్దీ, ఇంతకు ముందు ఉన్నంత పోటీ తత్వం నాలో లేదు. క్రమంగా తగ్గుతూ వస్తుంది" అని ఆమె స్పష్టం చేసింది. అలీసా హీలీ రిటైర్మెంట్ ప్రకటనపై క్రికెట్ ఆస్ట్రేలియా సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ స్పందించారు. మహిళా క్రికెట్ చరిత్రలో హీలీని అత్యుత్తమ క్రీడాకారిణిగా అభివర్ణించారు. "అలిస్సా ఈ ఆట చరిత్రలో అత్యుత్తమ క్రీడాకారిణులలో ఒకరు . తన 15 ఏళ్ల కెరీర్‌లో మైదానంలోనూ, బయట కూడా ఎంతో సహకారాన్ని అందించారు. ఆస్ట్రేలియన్ క్రికెట్ తరపున, నేను అలిస్సాకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎంతో మందికి స్ఫూర్తినిచ్చి, తనతో పాటు ఆట తీరును కూడా మార్చింది" అని గ్రీన్‌బర్గ్ అన్నారు. గత పది సంవత్సరాలుగా మహిళా క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యంలో హీలీ కీలక పాత్ర పోషించింది.



# వివాదంలో యశ్ టాక్సిస్

## మహిళా కమిషన్ నోటీసులు

కన్నడ స్టార్ నటుడు యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'టాక్సిక్' చిత్రం ప్రస్తుతం వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా టీజర్‌ను ఇటీవల చిత్రబృందం విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా టీజర్‌లో అశ్లీలతతో పాటు అభ్యంతరకర సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయంటూ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆప్ రాష్ట్ర కార్యదర్శి ఉషా మోహన్ ఈ ఫిర్యాదులో పేర్కొంటూ.. టీజర్‌లోని దృశ్యాలు పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపేలా ఉన్నాయని, తక్షణమే ఈ టీజర్‌ను సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన మహిళా కమిషన్ వెంటనే రంగంలోకి దిగింది. టీజర్‌లోని అభ్యంతరకర దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. అంతేకాకుండా, దీనిపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశించింది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' అనే ఉపశీర్షికతో రూపొందుతున్న ఈ చిత్ర గ్లింప్స్‌లో ఇంటిమేట్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో నెట్టింట పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ విమర్శలపై దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ కాస్త ఘాటుగానే స్పందించారు. ఒక మహిళా దర్శకురాలు అయ్యుండి ఇలాంటి సన్నివేశాలను ఎలా చిత్రీకరించారు అంటూ వస్తున్న కామెంట్లను చూసి తాను ఏమాత్రం ఆశ్చర్యపోవడం లేదని, ఆ విమర్శలను తాను చాలా తేలిగ్గా తీసుకుంటున్నానని ఆమె స్పష్టం చేశారు.



తమిళ నటి ఆ పార్వతి తిరువోతు ఓ సినిమా షూటింగ్ లో తనకు జరిగిన చేదు సంఘటన గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తమిళ్ లో ధనుష్ హీరోగా 2013లో మరియన్ అనే సినిమా వచ్చింది. భరత్ బాలా దర్శకత్వం వహించిన ఈ సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమా షూటింగ్ గురించి మాట్లాడుతూ ' నేను తమిళంలో 'మరియన్' అనే సినిమాలో నటించాను.షూటింగ్ మొదటి రోజు షూటింగ్ లో హీరో ధనుష్ తో లవ్ సీన్ చేస్తున్నాను ఆ సీన్ లో నన్ను పూర్తిగా నీళ్లలో ముంచేశారు. వాళ్ళు నాపై నీళ్లు పోస్తున్నారు. సీన్ సరిగా రాలేదని మళ్ళి మళ్ళి నీళ్లు పోస్తూనే ఉన్నారు. అప్పుడు చాలా ఇబ్బంది పడ్డాను. కానీ నా చుట్టూ ఎవరూ నన్ను జాగ్రత్తగా చూసుకోలేదు. ఒకానొక సమయంలో నేను వాళ్ళ దగ్గరికి తిరిగి వెళ్లి హోటల్ కి వెళ్లి బట్టలు మార్చుకుని వస్తాను కాస్త బ్రేక్ ఇవ్వండి అని చెప్పను. వాళ్ళు కాదు అది సాధ్యం కాదు అని అన్నారు. నాకు ఇంకా ఓపిక నశించి గట్టిగా అరుస్తూ ' నేను పీరియడ్స్ లో ఉన్నాను. నేను వెళ్లాలి అని అరిచాను. వాళ్ళు ఏమనుకుంటారోనని కూడా నేను అసలు ఆలోచించలేదు. అప్పుడు సెట్ లో 50 మంది ఉన్నారు. వాళ్ళలో ముగ్గురు మాత్రమే అమ్మాయిలు. అవేవి పట్టించుకోకుండా నేను వెళ్ళిపోయానన్నారు. బట్టలు మార్చుకుందామన్న అదనంగా డ్రెస్ తెచ్చుకోక పోవడంతో ఇబ్బంది పడ్డానని వివరించారు.

---

# ఆనాటి ఘటన గుర్తు చేసుకున్న పార్వతి తిరువోతు

# బోల్డ్ మూవీ అన్న రజనీకాంత్... ఆనందంతో పొంగిపోయిన శివకార్తికేయన్

నటుడు శివకార్తికేయన్ నటించిన తాజా చిత్రం 'పరాశక్తి'పై అగ్ర తారల నుంచి ప్రశంసల వెల్లువెత్తుతున్నాయి. సూపర్‌స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్ ఈ సినిమాను ప్రత్యేకంగా అభినందించడం కోలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాన్ని శివకార్తికేయన్ స్వయంగా మీడియా సమావేశంలో పంచుకున్నారు.మంగళవారం చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో శివకార్తికేయన్ మాట్లాడుతూ.. "నా తలైవర్ రజనీకాంత్ సార్ నిన్న ఫోన్ చేసి సినిమా గురించి మాట్లాడారు. 'ఇది చాలా బోల్డ్ సినిమా. ముఖ్యంగా సెకండాఫ్ అద్భుతంగా ఉంది' అని మెచ్చుకున్నారు. నా నటనను కూడా ఆయన ప్రశంసించడం చాలా సంతోషాన్నిచ్చింది" అని తెలిపారు.అంతేకాకుండా, కమల్ హాసన్ కూడా సినిమా చూసి చిత్ర బృందాన్ని అభినందించారని శివకార్తికేయన్ వివరించారు. "కమల్ సార్ నుంచి ప్రశంసలు అందుకోవడం అంత సులభం కాదు. ఆయన నాతో ఐదు నిమిషాల పాటు సినిమా గురించి మాట్లాడారు. ఇది నాకు దక్కిన పెద్ద గౌరవం" అని ఆనందం వ్యక్తం చేశారు.సుధా కొంగర దర్శకత్వం వహించిన 'పరాశక్తి' చిత్రం, 1960లలో తమిళనాడులో జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమం నేపథ్యంలో తెరకెక్కింది. శివకార్తికేయన్‌కు ఇది 25వ చిత్రం కావడం విశేషం. ఆయన సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటించగా, అథర్వ కీలక పాత్ర పోషించారు. జి.వి. ప్రకాశ్ సంగీతం అందించిన ఈ సినిమా జనవరి 10న పొంగల్ కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చింది.




# జపాన్‌లో పుష్ప-2 విడుదల

## జపాన్ చేరుకున్న హీరో అల్లు అర్జున్






ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన 'పుష్పరాజ్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 16న జపాన్‌లో 'పుష్ప 2: ది రూల్' భారీ స్థాయిలో విడుదల కానున్న నేపథ్యంలో, ఈ చిత్ర ప్రమోషన్ల కోసం బన్నీ స్వయంగా రంగంలోకి దిగారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి జపాన్ రాజధాని టోక్యోకు చేరుకున్నారు. సోమవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భార్య స్నేహా రెడ్డి, పిల్లలు అయాన్, అర్హలతో కలిసి కనిపించిన బన్నీ టోక్యో చేరుకున్నట్లు తెలుస్తుంది. టోక్యోలోని తన హోటల్ గది నుంచి నగర అందాలను చూపిస్తూ అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటో ప్రస్తుతం వైరల్ అవుతోంది.సినిమా విషయానికి వస్తే.. జపాన్ పంపిణీ సంస్థలు 'గీక్ పిక్చర్స్', 'షోచికూ' సంయుక్తంగా ఈ చిత్రాన్ని అక్కడ విడుదల చేస్తున్నాయి. జపాన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఈ సినిమాను అక్కడ 'పుష్ప కున్రిన్' అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో రష్మిక మందన్న 'జాతర' ఎపిసోడ్ మరియు ఫహాద్ ఫాసిల్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్ జపాన్ ఆడియన్స్‌ను కూడా మెప్పిస్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు ఇప్పటికే గ్లోబల్ వైడ్ వైరల్ అయ్యాయి. భారత్‌లో ఐదు భాషల్లో విడుదలైన 'పుష్ప 2', ఇప్పటికే సంచలన వసూళ్లతో 'ఇండస్ట్రీ హిట్'గా నిలిచింది. ఇప్పుడు జపాన్ మార్కెట్‌ను కూడా కొల్లగొట్టడం ద్వారా ఇండియన్ సినిమా ఖ్యాతిని మరింత పెంచాలని మైత్రీ మూవీ మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు.



# క్లైమాక్స్ లో పెద్ది.. ఫస్ట్ హాఫ్ కట్ రెడీగా!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథనాయకుడిగా బుచ్చిబాబు దర్శకత్వంలో -పెద్ది- తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే.ఆర్సీ 16వ చిత్రంగా ప్రేక్షకుల ముందుకొస్తుంది. అన్ని పనులు పూర్తి చేసి పాన్ ఇండియాలో మార్చి 27న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రిలీజ్ తేదీ విషయంలో టీమ్ ఎక్కడా రాజీ పడటం లేదు. ఎట్టి పరిస్థితుల్లో చెప్పిన తేదికే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని బుచ్చిబాబు అండ్ కో పని చేస్తుంది. ఇప్పటికే షూటింగ్ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. లిరికల్స్ సింగిల్స్ రూపంలో ప్రచారం కూడా మొదలు పెట్టారు.

తొలి లిరికల్ -చికిరి చికిరి- పాట ఏ రేంజ్ లో కనెక్ట్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. అన్ని పాటల రికార్డులను -చికిరి చికిరి- తిరగరాసింది. మోస్ట్ లవ్ బుల్ సాంగ్ గా నెట్టింట ట్రెండింగ్ లో నిలిచింది. రెహమాన్ ఈజ్ బ్యాక్ అనిపించిన సాంగ్ ఇది. చాలా కాలం తర్వాత రెహమాన్ తెలుగు సినిమాకు పనిచేయడం ...తొలి సాంగ్ సక్సెస్ అవ్వడంతో అతడు అంతే సంతోషంగా ఉన్నాడు. తర్వాత రిలీజ్ అయ్యే పాటలు ఎలా ఉంటాయి? అని శ్రోతల్లో ఆసక్తి పెరిగిపోతుంది. ఈనేపథ్యంలో తాజాగా షూటింగ్ అప్ డేట్ కూడా వచ్చేసింది.బ్యాలెన్స్ షూటింగ్ చకాచకా పూర్తి చేస్తున్నారు. దీనిలో భాగంగా క్లైమాక్స్ షూట్ హైదరాబాద్ లో ప్రారంభమైంది. ఓ భారీ సెట్ లో చరణ్ సహా ప్రధాన పాత్రలపై కీలక సన్నివేశాలతో పాటు, యాక్షన్ ఎపిసోడ్స్ ను చిత్రీకరిస్తున్నారు. సినిమాకు ఈ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని టీమ్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ప్రధమార్ధం కట్ మొత్తం సిద్దమైందని నిర్మాణ వర్గాల నుంచి అందుతోన్న సమాచారం. అందులో మరేవ్వరు క్రాస్ చెక్ చేయాల్సిన పని కూడా లేదు. అంత కాన్ఫిడెంట్ గా బుచ్చిబాబు ప్రధమార్ధం రెడీ చేసి పెట్టాడు.అలాగే సెకాండాఫ్ కి సంబంధించిన నిర్మాణ పనులు కూడా అంతే వేగంగా జరుగుతున్నాయి.

# మనశంకరవరప్రసాద్... తొలిరోజు 84 కోట్లు వసూళ్లు

'పండగకు వస్తున్నాం.. హిట్ కొడుతున్నాం..' అంటూ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చి సందడి చేశారు చిరంజీవి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదలైంది. ప్రీమియర్స్ నుంచే ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు హిట్ టాక్ రావడంతో మొదటిరోజు వసూళ్లపై అందరిలోను ఆసక్తి నెలకొంది. తాజాగా ఆ వివరాలను నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రీమియర్స్‌తో కలిపి మొదటి రోజు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.84 కోట్లు వసూలుచేసినట్లు వెల్లడించింది. 'మన శంకరవరప్రసాద్ గారు' బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టేశారంటూ పోస్టర్‌ను పంచుకుంది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613